సమగ్ర సమాచార పత్రిక

ముద్ర

www.mudranews.in

హైదరాబాద్
ఆదివారం, 15.11.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:14 సంచిక: 008
పేజీలు: 08 వెల: రూ. 5

విమానాలన్నీ బంద్

అమెరికాలో 11 వేల సర్వీసులు నిలిపివేత



- ఏటీసీ సాంకేతిక లోపం..
- ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల పడిగాపులు!
- ఒక్కసారిగా ఆగిన విమానాలు.. 15 లక్షల మందికి అవస్థలు!
- సైబర్ దాడి కాదు.. పాత వ్యవస్థలే కారణం: ట్రంప్ స్పష్టీకరణ

2

అయ్యప్ప భక్తులకు ఊరట

కేవలం 30 రోజుల్లో శబరిమల రోడ్డుకు కొత్త రూపు

- శబరిమల వెళ్లే చలక్కాయం-పంబ రహదారి నిర్మాణం పూర్తి
- రూ. 15 కోట్ల వ్యయంతో 12 మీటర్ల వెడల్పుగా విస్తరణ
- 9 నెలల ప్రాజెక్టును 30 రోజుల్లోనే పూర్తి చేసిన పీడబ్ల్యూడీ
- మంగళవారం ప్రారంభం కానున్న రెండు నెలల తీర్థయాత్ర సీజన్
- మలుపుల వద్ద క్రాష్ బారియర్లు , ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు



2

వర్కర్లకు రూ.15 లక్షల బీమా

గిగ్ కార్మికులకు సామాజిక భద్రతే లక్ష్యం: సీఎం రేవంత్



2

- గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డులు.. ప్రత్యేక బోర్డు
- కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ భరోసా
- గిగ్ వర్కర్లకు చట్టబద్ధ రక్షణ కల్పిస్తాం

గిరిబాబు కన్నుమూత

టాలీవుడ్ లో విషాదం

- అనారోగ్యంతో తుదిశ్వాస
- గిరిబాబు వయసు 80 సంవత్సరాలు
- 600కి పైగా చిత్రాల్లో నటన



2

బాలల అభ్యున్నతితోనే దేశ ప్రగతి

బాలలే దేశ భవితకు పునాదులు

- పిల్లల కలలకు అండగా ప్రభుత్వం
- విద్య, నైపుణ్యాలతో బాలల వికాసం
- బాలల భవిష్యత్తే దేశ భవిష్యత్తు



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బాలలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా విద్య, నైపుణ్యాలు, విలువలతో కూడిన సమగ్ర వికాసానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. నేటి బాలలే రేపటి యువత.. దేశ భవితకు పునాదులని తెలిపారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి కలలను సాకారం చేసేలా ఆత్మవిశ్వాసంతో తీర్చిదిద్దడం అందరి బాధ్యత అన్నారు. బాలల అభ్యున్నతితోనే రాష్ట్రం, దేశ ప్రగతి సాధ్యమని ఆకాంక్షించారు. రేపటి గొప్ప భవిష్యత్తుకు చిన్నారులే పునాదులని మంత్రి లోకేశ్ అన్నారు.

-ముద్ర, అమరావతి:

ఫాసిస్టులపై ప్రేమతో పోరాటం

భారత్ సమ్మేలో కేంద్రంపై రాహుల్

- ఫాసిస్టులపై రాహుల్ ఫైర్..
- గిగ్ వర్కర్లకు రాహుల్ సంక్షేమ భరోసా
- కార్మికులకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా.. రూ.10 లక్షల ప్రమాద బీమా
- గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు
- డెలివరీ కార్మికులకు రెస్ట్ హౌస్‌లు
- రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: సీఎం
- గిగ్ వర్కర్లతో రాహుల్, రేవంత్ బైక్ ర్యాలీ!

ముద్ర, హైదరాబాద్:
తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా జరిగిన భారత్ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర



స్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో ఫాసిస్టు శక్తుల ఆగడాలు పెరిగిపోయాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని ఆరోపించారు. అదే సమయంలో గిగ్ వర్కర్ల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రత్యేక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించి కార్మికులకు అండగా నిలిచారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాజకీయ సమరం.. మరోవైపు కార్మికుల హక్కులకు భరోసా.. ఇలా రాహుల్ తెలంగాణ పర్యటన రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



కేంద్రంపై రాహుల్ సమరభేరి

హెచ్ఐసీసీలో జరిగిన భారత్ సమ్మిట్‌లో మాట్లాడిన రాహుల్ గాంధీ.. దేశంలో రెండు రకాల ఆలోచనా విధానాల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. అన్నీ తమకే తెలుసని భావించేవారు ఒకవైపు, ఇతరుల అభిప్రాయాలను గౌరవిస్తూ నేర్చుకునే వారు మరోవైపు ఉన్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో తామే గొప్పవారమని, తామే అంతా అన్నట్లు వ్యవహరించే వారిని ఫాసిస్టులుగా అభివర్ణించారు. గత పదేళ్లుగా దేశంలో ఫాసిస్టు శక్తుల ఆగడాలు పెరిగాయని విమర్శించారు. ద్వేషం, హింసతో కాకుండా ప్రేమ, సత్యం, అహింసతోనే వాటిని ఎదుర్కొంటాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చివరి నిమిషంలో వీసాలు రద్దు చేయడంతో భారత్ సమ్మిట్‌కు పలువురు విదేశీ ప్రతినిధులు రాలేకపోయారని ఆరోపిస్తూ వారికి క్షమాపణలు తెలిపారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ 2024 ఎన్నికల ప్రక్రియపై నా ప్రశ్నలు లేవనెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మూడు నెలల వ్యవధిలో 70 లక్షలకు పైగా కొత్త ఓట్లు నమోదయ్యాయని ఆరోపించారు. అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్, బెంగళూరు ఐటీ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. **మిగతా 02లో**

తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్

మీనాక్షి నటరాజన్‌కు స్థానచలనం

- సందీప్ కుమార్‌కు కీలక బాధ్యతలు
- ఏఐసీసీ కీలక నిర్ణయం
- యువజన కాంగ్రెస్ నుంచి జాతీయ స్థాయికి!

ముద్ర, హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్ర నూతన ఇన్‌ఛార్జ్‌గా బీ ఎం సందీప్‌ని ఏఐసీసీ నియమించింది. దీంతో మీనాక్షి నటరాజన్ స్థానంలో సందీప్ ని నియమించినట్టు ఏఐసీసీ స్పష్టం చేసింది.

రాజకీయ ప్రస్థానం..
తెలంగాణ రాష్ట్ర నూతన ఏఐసీసీ బీఎం సందీప్ కుమార్ రాజకీయ ప్రస్థానం కర్ణాటక రాష్ట్రం చిక్కమగళూరు ప్రాంతానికి చెంది




న బీఎం సందీప్ కుమార్ చెందిన వ్యక్తి. ఈయన కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత విభాగం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేతగా గుర్తింపు పొందారు. దీంతో పాటుగా గతంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు నిర్వహణ చేసినట్టు సమాచారం.

జాతీయ కన్వీనర్‌గా..
ఇక రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ (RGPRS)లో జాతీయ కన్వీనర్‌గా సందీప్ పనిచేసారు. కర్ణాటక రాష్ట్ర కన్వీనర్‌గా కూడా పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా ఆయనకు పేరుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో సంస్థాగత బాధ్యతలు చేపట్టిన నేతగా గుర్తింపుతో పాటు ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శిగా మహారాష్ట్ర రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దీంతో కేరళ రాష్ట్రానికి కూడా అదనపు ఏఐసీసీ కార్యదర్శి బాధ్యతలను కాంగ్రెస్ అదిష్టానం అప్పగించింది. యువజన కాంగ్రెస్ నుంచి ఏఐసీసీ స్థాయి వరకు రాజకీయ ప్రస్థానంలో ఆయన ఏంతో అనుబవమున్న వ్యక్తిగా పేరుంది.

రచ్చ రేపుతున్న కవిత పాలిటిక్స్

సైలెంట్ మోడ్‌లో కేటీఆర్, హరీష్ రావు!

- కవిత విమర్శలతో బీఆర్ఎస్‌లో కలకలం
- మౌనం వీడిన గులాబీ నేతలు.. కవితపై ఎదురుదాడి
- కేటీఆర్, హరీశ్‌లకు కేసీఆర్ గ్రీన్ సిగ్నల్?
- కవితకు ఆర్ఎస్ ప్రవీణ్ స్ట్రాంగ్ వార్నింగ్
- కవిత వ్యూహంలో బీఆర్ఎస్ చిక్కుకుందా?



ముద్ర, డెస్క్:
సిద్దిపేట కేంద్రంగా కవిత హరీశ్‌రావుపై ఘాటు విమర్శలు చేశారు. కేసీఆర్ పైనా ఇండైరెక్టుగా సెటైర్లు వేశారు. కేటీఆర్‌నూ తూర్పారబట్టారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్‌హౌజ్‌కు సాగునీళ్లు తరలించుకుపోతున్నారని క్లారిటీ ఇచ్చేశారు. ఫామ్‌హౌజ్ చుట్టూ ఆ కుటుంబానికి సంబంధించిన భూములు ఉన్నాయని గూగుల్ మ్యాప్‌లో పాయింట్ చేసి మరీ మీడియాకు చూపించారామె. ఆ కుటుంబ అవినీతిలో తాను లేనని చెప్పుకున్నారు. నిమ్స్‌లో వంద కోట్ల స్కామ్‌కు హరీశ్ తెరలేపారని కూడా ఆరోపించారు కవిత. కాళేశ్వరం ప్రాజెక్టు ఉద్దేశ్యమే పక్కదారి పట్టిందని, లక్ష్యం నీరుగారిపోయిందని **మిగతా 02లో**

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక

18 నుంచి భారీ వర్షాలు!

- బంగాళాఖాతంలో క్రమంగా బలపడుతోన్న అల్పపీడనం
- 16 సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం
- కోస్తాంధ్ర, ఒడిశాలలో 18, 19 తేదీల్లో భారీ వర్షా ల సూచన
- సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక
- నవంబర్ 15 నాటికి తీరానికి తిరిగి రావాలని అధికారుల సూచన



2

అండర్-19 ఆసియా కప్ విజేత భారత్..

ఒక వికెట్ తేడాతో పాకిస్థాన్ పై విజయం

- ఆఖరి బంతికి సంచలనం..
- ఒమన్ లో అండర్-19 ఆసియా కప్.. దాయాదుల మధ్య టైటిల్ సమరం
- ఆఖరి బంతి వరకు ఉత్కంఠభరితం.. పాకిస్థాన్‌పై భారత్ గెలుపు



2

ఇదీ AI ముద్ర

హసీనాను తీసుకెళ్లాలంటే.. సైనిక విమానంతో రండి: బంగ్లాకు భారత్ షరతులు!



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in | @mudranews
ఆదివారం, 15 నవంబర్, 2026

వంటగదిలో దుర్వాసన పోవాలంటే

ఉల్లిపాయను కోసేటప్పుడు వచ్చే వాసన చేతులకు అంటుకుంటుంది. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం ద్వారా వాసనను తగ్గించుకోవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్ వస్తువుతో చేతులను రుద్దడం కూడా కొందరికి ఉపయోగపడుతుంది.



ఫాసిస్టులపై ప్రేమతో పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా

భారత్ సమ్మిట్ రాజకీయ సందేశాలకే పరిమితం కాకుండా, గిగ్ వర్కర్ల సంక్షేమ కార్యక్రమానికి కూడా వేదికైంది. జయభేరి గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. ఓలా, ఉబర్, స్విగ్గీ, జొమాటో, ర్యాపిడో వంటి సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం ద్వారా గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా, రూ.10 లక్షల ప్రమాద బీమాతో పాటు పింఛను, ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందనున్నాయి. ప్రతి డెలివరీ, రవాణా లావాదేవీపై కంపెనీల నుంచి సంక్షేమ నిధికి వాటా జమయ్యేలా నిబంధనలు రూపొందించారు. కార్మికులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించడం, సంక్షేమ బోర్డు ఏర్పాటు, అత్యవసర హెల్ప్‌లైన్, పానిక్ బటన్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. వేతనాలను నిర్ణీత గడువులో చెల్లించడంతో పాటు సరైన కారణం లేకుండా ఉద్యోగాల నుంచి తొలగించకుండా రక్షణ కల్పించనున్నారు. ఎండల్లో, వానల్లో రోడ్లపై తిరుగుతూ పనిచేసే డెలివరీ సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు హైదరాబాద్‌తో పాటు ఇతర నగరాల్లో రెస్ట్ హౌస్‌లు నిర్మిస్తామని రాహుల్ వెల్లడించారు. ప్రతి డెలివరీ ద్వారా కార్మికులకు ఎంత ఆదాయం వస్తుందో స్పష్టంగా తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: రేవంత్

గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమలు ప్రారంభం కావడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్ర సమయంలో గిగ్ వర్కర్లు రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను వివరించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి ప్రత్యేక రక్షణ కల్పిస్తామని ఇచ్చిన హామీని ఇప్పుడు నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి గిగ్ వర్కర్లతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నోవాటెల్ నుంచి శిల్పారామం మీదుగా జయభేరి గ్రౌండ్స్ వరకు సాగిన కార్యక్రమంలో కార్మికులతో మమేకమయ్యారు. అంతకుముందు నోవాటెల్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో సమావేశమైన రాహుల్.. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భారత్ సమ్మిట్ ఏర్పాట్లపై చర్చించారు. రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనలో కేంద్రంపై రాజకీయ విమర్శలు, గిగ్ వర్కర్లకు సంక్షేమ భరోసా ప్రధానాంశాలుగా నిలిచాయి. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ తన పోరాట పంథా చాటడంతో పాటు, తెలంగాణలో కార్మిక సంక్షేమాన్ని రాజకీయ అజెండాలో ముందుకు తెచ్చే ప్రయత్నం చేసింది.

రచ్చ రేపుతున్న కవిత పాలిటిక్స్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఇవన్నీ విన్న తరువాత ఇక సైలెంట్‌గా ఉండటం భావ్యం కాదని డిసైడ్ అయ్యింది గులాబీ పార్టీ.

ఇక మౌనం వీడాల్సిందే..

తండ్రి కేసీఆర్ వ్యూహాత్మకంగానే కవిత ఆరోపణలపై మౌనాన్నే ఆశ్రయిస్తున్నా.. కేటీఆర్, హరీశ్ మాత్రం తట్టుకోలేకపోతున్నారు. అందుకే కేసీఆర్‌ను కూడా ఈ విషయంలో ఒప్పించినట్టున్నారు. ఇక మౌనం వీడాల్సిందేనని గట్టిగానే వాదించినట్టున్నారు. పెద్దాయన కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడంటున్నారు. అందుకే ఇవాళ పార్టీ తరుపున ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కవితపై ఘాటు విమర్శలు చేశారు. పార్టీ అగ్రనాయకత్వం తరుపున ఆర్ఎస్‌ను పంపారని అందరికీ తెలిసిపోయింది. ప్రవీణ్ ఆరోపణలు కూడా తీవ్రంగానే ఉన్నాయి. కవిత..రేవంత్‌రెడ్డి సారథ్యంలో తన పార్టీని నడుపుతున్నారని ఆరోపించారు. రేవంత్ తో కలిసి కంపెనీలను ఏర్పాటు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి టీఆరెస్ పార్టీ నాలుగో అనుబంధ సంస్థగా మారిందన్నారు. ముమ్ముందు ఇంకా చాలా విషయాలు బయటపెడతామని ఆమెకు డైరెక్టు వార్నింగ్ ఇచ్చారు ఆర్ఎస్.

కేసీఆర్ .. కవితను పార్టీ నుంచి వెళ్లగొట్టి మంచి పనిచేశారని, ఆయనకు కృతజ్ఞతలు చెప్పడం ద్వారా కవితను మరింతగా రెచ్చిగొట్టారు ప్రవీణ్. హరీశ్‌పై కోపంతో ఏ వేవో పనిగట్టుకుని ఆరోపణలు చేసే క్రమంలో ఆమె సోయి తప్పి మాట్లాడుతున్నారని హద్దు మీరి విమర్శించారు. ఇకపై మా మాటల దాడి కొనసాగుతుందని, ఇది మొదటి ఎపిసోడేనంటూ కాస్కో.. కవిత అనే విధంగా వ్యాఖ్యానించారాయన. కవిత పార్టీ పెట్టిన తరువాత .. ఆమె ఆ పార్టీ పై, నేతలపై చేసిన ఆరోపణలపై స్పందించడం ఇదే తొలిసారి. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను తొలత దింపినా.. ముమ్ముందు ఇక మిగిలిన సీనియర్లు కూడా కవితపై ఫైర్ అయ్యేందుకు బయటకు రానున్నారని తెలుస్తోంది. గతంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్ రెడ్డిలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ ఆదేశాల మేరకు మళ్లీ సైలెంట్ అయ్యారు. కవిత వ్యూహం కూడా బీఆరెస్ మౌనవ్రతాన్ని భంగం చేయాలనే. ఆమె వ్యూహంలో బీఆరెస్ చిక్కుకుంటున్నదా? అనే కొత్త చర్చ కూడా నడుస్తోంది.

ఆఖరి బంతికి సంచలనం



ముద్ర, డెస్క్:

మొదట బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 337 పరుగులు సాధించిన పాకిస్థాన్ లక్ష్య ఛేదనలో 309 పరుగుల వద్ద 9వ వికెట్ కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ భారత్ ఆఖరి వికెట్‌కు అజేయంగా 30 పరుగులు జోడించి జట్టును గెలిపించిన మోహిత్ ఉల్వా, వెంకట, ఒమన్‌లోని అల్ అమరత్ వేదికగా జరిగిన అండర్–19 ఆసియా కప్ ఫైనల్లో భారత యువ జట్టు చరిత్ర సృష్టించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో భారత్ ఒక్క వికెట్ తేడాతో అద్భుత విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. తొలుత పాకిస్థాన్ 337 పరుగులు చేయగా.. లక్ష్య ఛేదనలో భారత్ 339 పరుగులు చేసి గెలిచింది. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన వేళ మోహిత్ ఉల్వా ఫోర్ కొట్టి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. 26 బంతుల్లో అజేయంగా 49 పరుగులు చేసిన మోహిత్ భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత

ముద్ర, హైదరాబాద్:


తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో టాలీవుడ్ పరిశ్రమలో విషాద ఛాయలు అలముకున్నాయి.

గిరిబాబు పూర్తి పేరు యర్రా శేషగిరి రావు. ఆయన 1946 జూన్ 8న ఉమ్మడి ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించారు. చిన్నతనం నుంచే నాటకాలు, కళారంగంపై ఉన్న ఆసక్తితో ఆయన సినిమా రంగం వైపు అడుగులు వేశారు. 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంతో ఆయన నటుడిగా వెండితెరకు పరిచయమయ్యారు. ప్రారంభంలో కథానాయకుడిగా కొన్ని సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ప్రతినాయకుడిగా (విలన్), హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారి తనదైన ప్రత్యేక శైలితో అభిమానాన్ని చూరగొన్నారు.

నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో గిరిబాబు 600 కు పైగా చిత్రాల్లో నటించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, మోహన్ బాబు వంటి అగ్ర కథానాయకులందరితోనూ కలిసి నటించిన అనుభవం ఆయన సొంతం. 1977లో వచ్చిన పౌరాణిక చిత్రం 'కురుక్షేత్రం'లో దుశ్శాసనుడి పాత్రలో ఆయన చూపిన నటన ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోయింది. ఆ తర్వాత జ్యోతి, మెరుపు దాడి, పసివాడి ప్రాణం, బాలగోపాలుడు, హలో బ్రదర్, సింధ్రి, లిటిల్ సోల్జర్స్, నిన్నే పెళ్లాడతా, చంద్రలేఖ, నువ్వే కావాలి వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలను పోషించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త తరం హీరోల చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. మహేశ్ బాబు 'అతడు' చిత్రంలో హీరోయిన్ తండ్రిగా ఆయన చేసిన నటన విశేష ఆదరణ పొందింది. అలాగే గమ్యం, అ ఆ, గీత గోవిందం, డిస్కో రాజా, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, జాతిరత్నాలు వంటి సినిమాల్లో విభిన్న పాత్రలతో చివరి వరకూ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.

గిరిబాబు కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా పరిశ్రమకు విశేష సేవలందించారు. ఆయన స్వీయ దర్శకత్వంలో 'రణరంగం' (1985), 'ఇంద్రజిత్' (1990), 'నీ సుఖమే నే కోరుతున్నా' (2008) వంటి సినిమాలు తెరకెక్కాయి. అలాగే 'మెరుపు దాడి', 'దేవతలారా దీవించండి' వంటి పలు చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. గిరిబాబు మరణం పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. గిరిబాబుకు ఇద్దరు సంతానం కాగా, పెద్ద కుమారుడు రఘుబాబు ప్రముఖ కమెడియన్ గా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు బోసుబాబు గతంలో ఓ చిత్రంలో నటించారు. గిరిబాబు అర్ధాంగి శ్రీదేవి 2018లో కన్నుమూశారు.



రూ.15 లక్షల బీమా!

ముద్ర, హైదరాబాద్:

గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. జయభేరి గ్రౌండ్స్‌లో నిర్వహించిన గిగ్ వర్కర్ల సభకు వీరు హాజరయ్యారు. గిగ్ వర్కర్స్ విధివిధానాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గిగ్ వర్కర్ల కష్టానికి చట్టబద్ధమైన ఆదాయం లభించట్లేదని రేవంత్ రెడ్డి అన్నారు. వారి చట్టపరమైన రక్షణ, గుర్తింపు కోసం ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గిగ్ వర్కర్లకు న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చేతులమీదుగా ఈ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.' నెహ్రూ జయంతి సందర్భంగా గిగ్‌వర్కర్లకు పథకం ప్రారంభిస్తున్నాం. వారికి ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల జీవిత బీమా అమలు చేస్తాం. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య భద్రత కల్పిస్తాం. గిగ్ వర్కర్ల బోర్డు ఏర్పాటు చేసి.. గుర్తింపు కార్డులు ఇస్తాం. ఈ చట్టం తప్పకుండా వారికి రక్షణ కల్పిస్తుంది'' అని సీఎం అన్నారు. అంతకుముందు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. శిల్పకళా వేదిక నుంచి జయభేరి గ్రౌండ్స్ వరకు చేపట్టిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

విమానాలన్నీ బంద్

ముద్ర, హైదరాబాద్:

అగ్రరాజ్యం అమెరికాలో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాంకేతిక సమస్య కారణంగా దాదాపు 11వేల విమానాలు కొన్ని గంటల పాటు ఎయిర్‌పోర్టుల్లోనే నిలిచిపోయాయి. ఏటీసీ కమ్యూనికేషన్ సమస్య కారణంగా విమాన సేవలను నిలిపివేసినట్లు ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం పరిస్థితి మెరుగుపడిందని.. విమాన సర్వీసులను నెమ్మదిగా పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు.

అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 4 గంటల (భారత్‌లో శనివారం తెల్లవారుజామున 2.30 గంటల) సమయంలో ఈ అంతరాయం ఏర్పడింది. ప్రాంతీయ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ల (ATC) వద్ద కమ్యూనికేషన్ వ్యవస్థల్లో సాంకేతిక సమస్య కారణంగా అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అమెరికా వ్యాప్తంగా విమానాల టేకాఫ్‌లను నిలిపివేయాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఆదేశించారు. దీంతో వేలాది విమాన సర్వీసులపై ప్రభావం పడింది. దాదాపు 10వేల విమానాలు ఆలస్యమయ్యాయని, మరో 1000 సర్వీసులు రద్దయ్యాయని ఫ్లైట్ ట్రాకింగ్ సర్వీస్ 'ఫ్లైట్ అవేర్' డేటా వెల్లడించింది. కొన్ని వందల విమానాలను దారిమళ్లించారు. దీంతో దాదాపు 15లక్షల మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో పడిగాపులు కాశారు.

22 ప్రాంతీయ ఏటీసీ కేంద్రాల్లో కమ్యూనికేషన్ సమస్య తలెత్తింది. కాలం చెల్లిన టెలికమ్యూనికేషనల్ మౌలిక సదుపాయాలు, ఓవర్ లోడ్ స్విచ్‌లు, రూటర్ల కారణంగా సాంకేతిక వైఫల్యం నెలకొన్నట్లు అమెరికా రవాణా మంత్రి సీన్ డఫీ వెల్లడించారు. అమెరికా ఏటీసీ వ్యవస్థలు చాలా పాతవని, ఇప్పటికీ అనలాగ్ సిస్టమ్స్‌పైనే ఆధారపడినట్లు పేర్కొన్నారు. అందుకే డేటా ఎక్కువగా ఉన్నప్పుడు ఓవర్ లోడ్ సమస్య తలెత్తుతున్నట్లు తెలిపారు. 'ఈ సమస్య కారణంగా రాడార్లు, టెలికమ్యూనికేషన్ సామర్థ్యాలను పూర్తిగా కోల్పోలేదు. అయితే, భద్రతా కారణాలు, ప్రయాణికుల రక్షణ దృష్ట్యా విమానాలను నిలిపివేయాలని నిర్ణయించాం' అని సీన్ డఫీ స్పష్టం చేశారు. ఎఫ్ఏఏ ఆదేశాలు జారీ చేసినప్పుడు దాదాపు 3500 విమానాల్లో గాల్లోనే ఉన్నాయి. అవన్నీ అత్యవసరంగా సమీప ఎయిర్‌పోర్టుల్లో ల్యాండయ్యాయి. సమస్యను పరిష్కరించిన అనంతరం దాదాపు 4 గంటల తర్వాత ఎఫ్ఏఏ తన గ్రౌండ్ ఆర్డర్స్‌ను ఎత్తివేసింది.

సైబర్ దాడి కాదు: ట్రంప్

ఈ పరిణామాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇది సైబర్ దాడి లేదా కృత్రిమ మేధ కారణంగా ఏర్పడిన సమస్య కాదని ఆయన తెలిపారు. మైక్రోసాఫ్ట్ సర్వీసులకు అంతరాయం ఏర్పడిన సమయంలోనే విమాన సేవలు నిలిచిపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, దీనికి తమ సేవలతో ఎలాంటి సంబంధం లేదని టెక్ దిగ్గజం వెల్లడించింది. 2023 జనవరిలోనూ ఈ తరహా సమస్య తలెత్తింది. సాంకేతిక వైఫల్యం కారణంగా నాడు ఎయిర్‌లైన్లకు ఎఫ్ఏఏ అధికారులు నోటమ్ జారీ చేశారు. దీంతో వేలాది విమానాలు ఎయిర్‌పోర్టులకే పరిమితమయ్యాయి. ఇక, 2001 సెప్టెంబరు 11న అగ్రరాజ్యంలో చోటుచేసుకున్న భీకర ఉగ్రదాడి సమయంలోనూ విమానాలను ఇలాగే నిలిపివేశారు. అయితే, ఇది మరో 9/11 కాదని ఏవియేషన్ అధికారులు వెల్లడించారు.

అయ్యప్ప భక్తులకు భారీ ఊరట



ముద్ర, తిరువనంతపురం :

శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు కేరళ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. మండల–మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్ ప్రారంభానికి ముందే చలక్కాయం–పంబ కీలక రహదారి ఆధునికీకరణ పనులను పూర్తి చేసింది. సుమారు రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన 4.5 కిలోమీటర్ల రహదారి పనులను కేవలం 30 రోజుల్లోనే పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) ముగించింది. వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు తొమ్మిది నెలల గడువు ఉండగా, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి రికార్డు సమయంలో పూర్తి చేశారు. భక్తుల రాకపోకలకు కీలకమైన ఈ రహదారిని గతంలో ఉన్న వెడల్పు నుంచి 12 మీటర్లకు విస్తరించారు. ప్రమాదకరమైన మలుపుల వద్ద క్రాష్ బారియర్లు, సూచిక బోర్డులు, రోడ్డు మార్కింగ్స్ ఏర్పాటు చేశారు. రహదారికి ఇరువైపులా కాంక్రీట్ ఇంటర్‌లాకింగ్ బ్లాక్‌లను కూడా అమర్చారు. దీంతో పంబకు చేరుకునే భక్తుల ప్రయాణం మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారనుంది. బిటుమెన్ కొరత, నిర్మాణ సామగ్రి రవాణాలో జాప్యం, ప్రతికూల వాతావరణం వంటి సవాళ్లు ఎదురైనా అధికారులు పనులను వేగంగా పూర్తి చేశారు. రహదారికి రెండు వైపులా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిర్మాణాన్ని కొనసాగించారు. ఈ అరుదైన విజయంపై ప్రజా పనుల శాఖ మంత్రి పి.కె. బషీర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల సమన్వయం, ముఖ్యమంత్రి సహకారంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. రానున్న 2 నెలల పాటు లక్షలాది మంది అయ్యప్ప భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఈ రహదారి అందుబాటులోకి రావడం వారికి పెద్ద ఊరటనివ్వనుంది.

కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక

ముద్ర, అమరావతి :

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడుతూ కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వైపు కదులుతోంది. ఇది రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో నవంబర్ 18, 19 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో, అండమాన్ సముద్రానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 15వ తేదీ ఉదయానికి వాయుగుండంగా, ఆ తర్వాత మరింత తీవ్రమై నవంబర్ 16 సాయంత్రం నాటికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా రూపాంతరం చెందుతుందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ కారణంగా అండమాన్ నికోబార్ దీవుల్లో 16 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని తెలిపారు.

మత్స్యకారులకు తీవ్ర హెచ్చరికలు

తుపాను నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబర్ 15వ తేదీలోగా సురక్షితంగా తీరానికి తిరిగి రావాలని స్పష్టం చేసింది. అలాగే, మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వెళ్లరాదని కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా నవంబర్ 17 వరకు అండమాన్ సముద్రంలోకి, నవంబర్ 15 నుంచి 18 వరకు ఆగ్నేయ బంగాళాఖాతంలోకి, నవంబర్ 16 నుంచి 19 వరకు మధ్య బంగాళాఖాతంలోకి వేటకు వెళ్లడం అత్యంత ప్రమాదకరమని అధికారులు సూచించారు. ఇటీవలే 'అర్నాబ్', 'మురసు' తుపానులు ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అనుభవాల దృష్ట్యా తాజా హెచ్చరికలను తీవ్రంగా పరిగణించి, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 15.11.2026
www.mudranews.in | @mudranews

ఉల్లిపాయతో కళ్ల మంట తగ్గించుకోవచ్చా?

ఉల్లిపాయ కోసేటప్పుడు కళ్లలో నీళ్లు రావడం సహజం. ఉల్లిపాయను ఫ్రిజ్‌లో కొద్దిసేపు ఉంచి కోయడం, పదునైన కత్తిని ఉపయోగించడం వల్ల కళ్ల మంటను కొంత తగ్గించుకోవచ్చు.



రాంచందర్‌రావును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా నిరసనకు సిద్ధమవుతుండగా చర్యలు



ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ రాహుల్‌గాంధీ పర్యటనకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన చేపట్టేందుకు సిద్ధమైన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. తార్నాకలోని రాంచందర్‌రావు నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయనను బయటకు వెళ్లకుండా గృహనిర్బంధం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం అన్యాయమని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్నది భారత్ సమ్మిట్ కాదని, అది యాంటీ భారత్ సమ్మిట్ అని బీజేపీ విమర్శించింది. తెలంగాణ ప్రజల పన్నుల సొమ్మును వృథా చేస్తూ, రాజకీయంగా విఫలమైన రాహుల్ గాంధీని తిరిగి రాజకీయంగా నిలబెట్టేందుకు, దేశ వ్యతిరేక శక్తులకు వేదిక కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నారని ఆరోపించింది. దేశానికి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి బోధించే కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరా స్తోందని విమర్శించింది. ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన ప్రభుత్వానికి ప్రజల నిరసనలను అడ్డుకునే నైతిక హక్కు లేదని పేర్కొంది. శాంతియుత నిరసనలకు భయపడి రాష్ట్ర అధ్యక్షుడిని గృహనిర్బంధం చేయడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని బీజేపీ మండిపడింది. రాంచందర్‌రావుపై విధించిన హౌస్ అరెస్ట్‌ను తక్షణమే ఎత్తివేయాలని, రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధించిన బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

నెహ్రూ జయంతి.. చిన్నారులకు సీఎం శుభాకాంక్షలు

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : దేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ జయంతి రోజున జరుపుకునే 'బాలల దినోత్సవం' సందర్భంగా ఆయన బాలలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్య, విజ్ఞాన, శాస్త్ర సాంకేతిక రంగాల అభి వృద్ధికి ఆయన వేసిన పునాదులు భారత ప్రగతికి బాటలు వేశాయని అన్నారు. నెహ్రూ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమానత్వం, లౌకికవాదం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని కోరారు. ప్రతి చిన్నారిలోనూ అపారమైన ప్రతిభ, సృజనాత్మకత, నూతన ఆలోచనలు దాగి ఉంటాయని నెహ్రూ గారు విశ్వసించేవారని గుర్తుచేశారు. బాలల హక్కులను పరి రక్షిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ, భయంలేని బాల్యాన్ని అందించి, వివక్షకు తావులేని సమాజాన్ని నిర్మించాలని అన్నారు. విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే నెహ్రూ గారి ఆశయాలకు నిజమైన నివాళి అని ఆయన అన్నారు.



క్రీడాకారుల సన్నద్ధతకు SATG కోచెస్ క్లినిక్

ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026పై కోచ్‌లకు ప్రత్యేక శిక్షణ
పోటీలకు మానసిక సంసిద్ధత, స్పోర్ట్స్ సైకాలజీపై అవగాహన

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026లో పాల్గొనే క్రీడాకారులను మెరుగ్గా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (SATG) ఆధ్వర్యంలో హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన 'కోచెస్ క్లినిక్' శనివారం ముగిసింది. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా కోచ్‌ల నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, ఐఏఎస్ మార్గదర్శకత్వంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రీయ పద్ధతులతో పాటు క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా కోచింగ్ విధానాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

కోచింగ్ ఫిలాసఫీపై శిక్షణ..

తొలిరోజు కోచింగ్ ఫిలాసఫీపై నందన్ ఫడ్నిస్ శిక్షణా తరగతి నిర్వహించారు. కోచ్‌లు తమ విలువలు, అనుభవాల ఆధారంగా వ్యక్తిగత కోచింగ్ విధానాన్ని ఎలా రూపొందించుకోవాలో వివరించారు. క్రీడాకారులే నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించడం, సరైన ప్రశ్నలు అడగడం, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.రెండో రోజు పోటీలకు మానసికంగా సిద్ధమయ్యే క్రమంలో స్పోర్ట్స్ సైకాలజీ ప్రాధాన్యంపై డాక్టర్ ముగ్ధా బవారే శిక్షణ ఇచ్చారు. కోచ్‌ల స్వీయ అవగాహన, విజువలైజేషన్, శ్వాస నియంత్రణ, సెల్ఫ్ టాక్ వంటి పద్ధతుల ద్వారా క్రీడాకారుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించవచ్చో వివరించారు.

యువ క్రీడాకారులకు మానసిక దృఢత్వం అవసరం

ఈ సందర్భంగా SATG వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ.. బలమైన కోచ్‌లే ప్రతిభావంతమైన క్రీడాకారులను తీర్చిదిద్దగలరన్నారు. ఈ శిక్షణ ద్వారా కోచ్‌లకు కోచింగ్ ఫిలాసఫీ, స్పోర్ట్స్ సైకాలజీపై ఆచరణాత్మక అవగాహన లభించిందని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026కు తెలంగాణ ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో యువ క్రీడాకారులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక సంసిద్ధత కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. విజువలైజేషన్, శ్వాస నియంత్రణ, సెల్ఫ్ టాక్ వంటి పద్ధతులు పోటీల సమయంలో ప్రశాంతంగా, ఏకాగ్రతతో, ఆత్మవిశ్వాసంతో రాణించేందుకు దోహదపడతాయని తెలిపారు. కోచింగ్ ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు తెలంగాణలో పోటీతత్వ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఈ కోచెస్ క్లినిక్ కీలకంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

తెలంగాణలో పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటండి

విదేశీ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు

ముద్రప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటే రాయబారులుగా నిల వాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విదేశీ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో రెండు రోజులపాటు జరిగిన 'భారత్ సమ్మిట్ 2026' ముగింపు సమావేశంలో శనివారం ఆయన మాట్లాడా రు. ఆర్థిక వృద్ధికి విస్తృత అవకాశాలున్న తెలంగాణ దేశంలో పెట్టుబడులకు అత్యంత ఆశాజనకమైన రాష్ట్రాల్లో ఒకటని అన్నారు. ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు రాష్ట్రం ప్రధాన కేంద్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. తమకున్న అంతర్జాతీయ పరిచయాలను ఉపయోగించి ఆయా దేశాల పెట్టుబడిదారులు, సంస్థలు, వ్యాపార వర్గాలను తెలంగాణతో అనుసంధానించాలని కోరారు. తెలంగాణలో వారు పొందిన అనుభవం రాష్ట్రంపై అంతర్జాతీయ ఆసక్తిని పెంచి, పెట్టుబడులు, దీర్ఘకాలిక భాగస్వామ్యాలకు దారితీయాలని ఆకాంక్షించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి సదస్సుకు వచ్చిన ప్రతినిధులకు, వక్తలకు, పాల్గొన్న వారందరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వారి భాగస్వామ్యంతో సదస్సుకు సార్థకత చేకూరిందని, ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు, కొత్తగా అందివస్తున్న అవకాశాలపై చర్చలు మరింత లోతుగా సాగాయని చెప్పారు.

మారుతున్న ప్రపంచంలో భారత్ పాత్రపై చర్చ..

మారుతున్న ప్రపంచ వ్యవస్థను, అందులో భారత్ స్థానాన్ని పరిశీలించేందుకు ఈ సదస్సు వేదికగా నిలిచిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృత్రిమ మేధ, క్లౌడ్ క్యాపిటలిజం, మరింత న్యాయబద్ధమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అవసరం, భవిష్యత్ రాజకీయాల్లో యువత పాత్ర, గ్లోబల్ సౌత్ దేశాల పరస్పర సహకారం, వాతావరణ మార్పులు, బహుపాక్షిక సంస్థల్లో సంస్కరణలు, లింగ న్యాయం వంటి అంశాలపై చర్చలు జరిగాయన్నారు. 'ఫోర్జింగ్ ఎ న్యూ వరల్డ్' (నూతన ప్రపంచ నిర్మాణం) అనే సదస్సు ఇతివృత్తం ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న కీలక మార్పులను అర్థం చేసుకొని, వాటిపై జరిగే చర్చల్లో భాగస్వాములు కావాలన్న పిలుపునిస్తోంద ని మంత్రి చెప్పారు. భిన్న అనుభవాలు, దృక్పథాలు ఒక వేదికపైకి రావడంతో ప్రజాస్వామ్యం, న్యాయం, అంతర్జాతీయ సహకారంపై లోతైన చర్చకు ఆస్కారం ఏర్పడిందన్నారు. డిజిటల్ శక్తి సమాజాలను ఎలా మార్చుతోందో, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను ఎలా ప్రభావితం చేస్తోందో సాంకేతికత, నూతన ప్రపంచ వ్యవస్థపై జరిగిన సమావేశాల్లో పరిశీలించారని తెలిపారు. ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, సంక్షేమంపై జరిగిన చర్చల్లో ప్రజలకు లభించే అవకాశాలు, వారి గౌరవం, శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. యువత, లింగ న్యాయం, మీడియా, ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై జరిగిన చర్చల్లో ప్రజాస్వామ్య సంస్థలు, ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించిన కీలక ప్రశ్నలు ప్రస్తావనకు వచ్చాయని చెప్పారు.



రాహుల్ గాంధీ పాల్గొనడంతో సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యం ..

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పాల్గొనడంతో సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను వినేందుకు రాహుల్ గాంధీ చూపే ఆసక్తిని, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, భారత వైవిధ్యానికి సంబంధించిన కీలక ప్రశ్నలను ఆయన లేవనెత్తే తీరును అభినందించారు. అంతర్జాతీయ వేదికపై భారత్ స్వరానికీ, దేశం తీసుకునే నిర్ణయాలకూ ప్రాధాన్యం పెరుగుతున్న తరుణంలో, ప్రజల ఆకాంక్షలను ప్రపంచంలో భారత్ పోషించాల్సిన పాత్రతో ముడిపెట్టి చూడగల రాహుల్ గాంధీ దృక్పథానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసిన మంత్రి, రాబోయే సంవత్సరాల్లో దేశానికి నాయకత్వం వహించేందుకు అవసరమైన లక్షణాలు ఆయనలో ఉన్నాయని దేశంలో చాలా మంది భావిస్తున్నారని చెప్పారు. "రాహుల్ గాంధీ గారూ, మీ ప్రసంగాన్ని వినాలని, భారత్, ప్రపంచం పట్ల మీ దృక్పథాన్ని తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని అన్నారు.

దీర్ఘకాలిక భాగస్వామ్యాలకు తోడ్పడండి..

"మీ దేశాలకు, సంస్థలకు తిరిగి వెళ్లాక తెలంగాణకు రాయబారులుగా నిలవండి. మా రాష్ట్రంలో మీ అనుభవాలను పంచుకోండి. ఇక్కడి అవకాశాలను పరిశీలించేందుకు ఇతరులను ప్రోత్సహిం చండి. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో, రాష్ట్రంతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలు నెలకొల్పడంలో తోడ్పడండి" అని విదేశీ ప్రతినిధులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు, ఇతర భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేసి, పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాలకు అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందన్నారు. ఈ సదస్సులో జరిగిన చర్చలు, అభిప్రాయాల మార్పిడి దీర్ఘకాలిక సంబంధాలకు, మరింత విస్తృతమైన అంతర్జాతీయ సహకారానికి దారితీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్లోబల్ థింక్ ట్యాంక్‌గా 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'

'భారత్ సమ్మిట్ – 2026' ముగింపు వేదికల్లో మంత్రి శ్రీధర్ బాబు

అంతర్జాతీయ అంశాలపై పరిశోధన, విధానపరమైన చర్చలు, ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాల అన్వేషణకు ఒక శక్తిమంతమైన గ్లోబల్ థింక్ ట్యాంక్‌గా 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు కార్యరూపం ఇచ్చేందుకు భారత్ సమ్మిట్ వేదికగా ఈ సంస్థను ప్రారంభించామన్నారు. శనివారం హెచ్‌ఐసీసీలో నిర్వహించిన 'భారత్ సమ్మిట్ – 2026' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సమ్మిట్ లో భాగంగా హెచ్‌ఐసీసీలో 12 అంతర్జాతీయ ప్యానెల్స్, హైటెక్స్ లో 8 'తెలంగాణ రైజింగ్' సెషన్లతో పలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించామన్నారు. ఏఐ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమానత్వం, వాతావరణ మార్పులు, శాంతి, మీడియా భవిష్యత్తు, ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరు తదితర అంశాలపై నిర్వహించిన చర్చల్లో వివిధ దేశాల ప్రతినిధులు, మేధావులు, పాల్గొన్నారన్నారు. ఆలోచనలు వేరుగా ఉన్నా, మరింత సమానత్వంతో, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యమిస్తూ, మానవీయ దృక్పథంతో కూడిన రేపటి ప్రపంచాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అందరూ అభిప్రాయపడ్డారన్నారు. ఈ సమ్మిట్ తెలంగాణకు గౌరవంతో పాటు బాధ్యతను కూడా తీసుకొచ్చిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచంతో అనుసంధానమవుతూనే సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండొచ్చని... అభివృద్ధి, సంక్షేమం, ప్రజల ఆత్మ గౌరవం కలిసే ముందుకు సాగొచ్చని తెలంగాణ నిరూపిస్తోందన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0'కు హాజరు కావాలని దేశ, విదేశీ ప్రతినిధులను ఆహ్వానించారు.




టాలీవుడ్‌లో విషాదం..

సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత
80 ఏళ్ల వయసులో తుదిశ్వాస..
600కు పైగా చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు

ముద్రప్రతినిధి, హైదరాబాద్ : తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు (80) శనివారం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. 1946 జూన్ 8న ప్రకాశం జిల్లా రావినూతల గ్రామంలో జన్మించిన గిరిబాబు అసలు పేరు యెర్రా శేషగిరిరావు. నటనపై ఆసక్తితో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఆయన 1973లో 'జగమే మాయ' చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు. దాదాపు ఐదు దశాబ్దాల సినీ ప్రయాణంలో 600కు పైగా చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.



తొలినాళ్లలో హీరోగా నటించినప్పటికీ, ఆ తర్వాత విలన్‌గా విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హాస్యనటుడిగా విభిన్న పాత్రలు పోషించి తనదైన ముద్ర వేశారు. 'కరుణామయుడు', 'సింహగర్జన', 'కంచు కాగడా', 'సింహాసనం', 'ఖడ్గం', 'అతడు', 'గమ్యం', 'దమరుకం', 'గీత గోవిందం' తదితర చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా గిరిబాబు తన ప్రతిభను చాటుకున్నారు. జయభేరి పిక్చర్స్ నిర్మాణ సంస్థను స్థాపించి పలు చిత్రాలను నిర్మించారు. 'రణరంగం', 'ఇంద్రజిత్', 'నీ సుఖమే నే కోరుతున్నా' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన వారసత్వాన్ని కుమారుడు, ప్రముఖ నటుడు రఘుబాబు కొనసాగిస్తున్నారు. గిరిబాబు మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన మరణం తీరని లోటుగా సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.



శ్రీవారి చిత్రకారుడు ఎస్.ఎం. శ్రీనివాసన్ కన్నుమూత

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : ప్రతి హిందూ ఇంట కొలువైన వేంకటేశ్వర స్వామి చిత్రపటాల వెనుక ఉన్న అద్భుత కళాకారుడు ఎస్.ఎం. శ్రీనివాసన్ (86) ఇక లేరు. ఆయన మృతిపట్ల భక్తులు, కళాకారులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. 1970లో తిరుమల శ్రీవారిని దర్శించుకుని రెండు ప్రధాన చిత్రాలను రూపొందించారు. ఈ చిత్రాలను టీటీడీ ఆమోదించి క్యాలెండర్లు, పోస్టర్ల ద్వారా ప్రచారంలోకి తెచ్చింది. ఆయన గీసిన స్వామివారి రూపాలే కోట్లాది ఇళ్లలో పూజలందుకుంటున్నాయి.

నీటి హక్కులపై ప్రధాని నుంచి హామీ తేవాలి

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణకు చట్టబద్ధంగా దక్కాల్సిన 968 టీఎంసీల గోదావరి జలాల వినియోగానికి సంబంధించిన అన్ని ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు సాధించేలా ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టమైన హామీ తీసుకురావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి, మంత్రి తెలంగాణ నీటి హక్కుల కోసం ప్రధానిని నిలదీసి హామీ తీసుకువస్తారా? లేక మౌనంగా తిరిగి వస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. సమ్మక్క–సారక్క ప్రాజెక్టు డీపీఆర్‌ను కొత్త మార్గదర్శకాల పేరుతో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వెనక్కి పంపడాన్ని తప్పుబట్టారు.

తెలంగాణ కాంగ్రెస్ ఏఐసీసీ ఇన్‌ఛార్జిగా బి.ఎం. సందీప్ నియామకం

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌ఛార్జిగా బి.ఎం. సందీప్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ నవంబర్ 14న అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు తెలంగాణ ఇన్‌ఛార్జిగా పనిచేసిన మీనాక్షి నటరాజన్ అందించిన సేవలు, కృషిని పార్టీ అభినందించింది.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in | @mudranews

ఆదివారం,
15 నవంబర్, 2026

4 వేదిక
Peoples Voice

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

వాట్సప్ నం.: 9849623744
మేయిల్: mudradaily@gmail.com

మీరు ప్రతిభావంతులేనా!

ప్రతిభ అనేది కొద్దిమందికి పుట్టుకతో వస్తుంది. మరి కొద్దిమందికి ఎదుగుతున్న కొద్దీ వారి మానసిక వికాసం ద్వారా వారు నేర్చుకునే/ అవలంభించే అభ్యసనా పద్ధతు ద్వారా "ప్రతిభను" మెరుగుపర్చుకోవచ్చు. సోక్రటీస్ దగ్గరికి వెళ్ళి ఓ యువకుడు "మీరు చాలా తెలివైన వారని విన్నాను నిజమేనా"? అంటాడు. ఆ ప్రశ్నకు సోక్రటీస్ "నేను అజ్ఞానిని నాకు ఏమి తెలియదంటాడు". ఈ మాట చెప్పడానికి ధైర్యం ఉండాలి. ప్రపంచానికి సోక్రటీస్ గురించి ఇప్పుడు కొత్తగా చెప్పేదే ముంటుంది చెప్పండి. సచిన్ "ప్రతిభావంతుడే" బాలే అతడి ప్రపంచం. క్రికెట్ ఆటే అతని ప్రతిభ. ప్రపంచంలో 'ప్రతిభ' లేని మనిషి లేడు. ఉపయోగించని ప్రతిభ మాత్రమే ఉంది. ఈ కథలో ఎవరు ప్రతిభావంతులో మీరే అంచనా వేయండి.



ఒక 'పిసినారి' వాడు తన ధాన్యపు గదిలో / గోదాములో చాలా ఎలుకలు ఉండడం చూసి ఒక తెల్లని పిల్లిని తెచ్చి గోదాములో వదిలి పెట్టాడు. పిల్లి నాలుగైదు రోజుల్లో అరవై డెబ్బె ఎలుకల్ని చంపింది. అసలే "పిసినారి" ఆపై సంకుచితపు ఆలోచనలు, ప్రతిగా ఇప్పుడు పిల్లిని రోజూ భరించి దానికి "ఆహారం" పెట్టడం వృధా అనుకోని దానిని తీసుకొని వెళ్ళి ఊరి బయట వదిలి వేశాడు. కానీ కొద్ది రోజుల తర్వాత ఆ గోదాములో మళ్ళీ ఎలుకల సందడి మొదలైంది. గోదాములో ధాన్యం వృధా అవుతుండడాన్ని చూసి కంగారుగా ఈసారి రెండో పిల్లిని తెచ్చాడు. ఈసారి తెచ్చిన పిల్లి కొంచెం మందగమనంతో (Inactive) ఉండేది. తనకు ఆకలేసినప్పుడు మాత్రమే "ఎలుకల్ని" వేటాడి తినేది. మిగితా వాటిని వదిలి వేసేది. ఈ కారణంగా ఆ గోదాములో ఎలుకలు పూర్తిగా తొలగింపబడలేదు. పిసినారి భావించినట్లుగా ఎలుకల్ని పిల్లి పూర్తిగా తొలగించలేకపోయింది. కాబట్టి పిల్లిని మరికొద్ది రోజులు ఆ గోదాములో ఉంచాలని నిర్ణయించుకుంటాడు.

అలా ఆ పిల్లిని ఎలుకల్ని పూర్తిగా నిర్మూలించే వరకు ఉంచాలని నిర్ణయించు కోవడాన్ని సైకాలజీలో "ఓవర్ కాంపిటెన్స్ ట్రాప్" (Over Competence Trap) అంటారు. అంటే ఆ పిసినారి పూర్తిగా ఇప్పుడు పిల్లిని నమ్మి పిల్లిపైనే భారం వేశాడు. పిల్లి పూర్తిగా ఎలుకల్ని నివారిస్తుందని అతిగా నమ్మడం, వాస్తవానికి మొదటి సారి తెచ్చిన తెల్ల పిల్లి రెండో దాని కన్నా వేగంగా ఎలుకల్ని సంహరించింది. కానీ "పిసినారి" తన అతి ఆలోచనతో దానిని తీసివేసి రెండవ దానిని ఎంచుకోవడం అనేది అవివేకపు ఆలోచనగా చెప్పవచ్చు. దీనివల్ల 'పిల్లి' లాభపడింది. కానీ లోభికి కలిగిన/ కలుగబోయే లాభం ఏమీ ఉండదు. దీనిని మీరు మన నిత్య జీవితానికి అన్వయించుకుంటే మీరు ఓ పనిని పూర్తి చేస్తున్నారు అంటే అది మీ "సామర్థ్యానికి" ప్రతీకగా చెప్పవచ్చు. సామర్థ్యానికి తగ్గట్టుగా మీరు పనిచేయలేకపోతే అది రేపటికి మిగిలిపోతుంది. ఇలా ప్రతిరోజు మొదటి రోజు పూర్తి చేయని పని రెండో రోజు మిగిలి వుంటుంది. రెండో రోజు పూర్తి చెయ్యని పని మూడో రోజు మిగిలి ఉంటుంది. అంటే ఆ పని ఎప్పటికీ పూర్తి కాదు.

అంటే ఇది ఓ రకంగా మీ అసమర్థతకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఓ కార్పొరేట్ కంపెనీ వాడు మీకు కోట్ల రూపాయల ఫ్యాకేజీలో వేతనం ఇచ్చి మీకు ఓ "టార్గెట్" ఇస్తే ప్రతిరోజు "పిల్లి" మాదిరిగానే బ్యాలన్స్ గా ఉంచితే మిమ్మల్ని ఆ కంపెనీ వాడు భరిస్తాడా? అందుకే మీ సామర్థ్యం/నైపుణ్యం (Skills) ఆధారంగానే మీ ప్రతిభను కంపెనీలు ఎప్పటికప్పుడు అంచనా వేస్తాయి. వారి అంచనాలకు తగ్గట్లుగా మీ పనితీరు లేకపోతే వెంటనే మీరు చేస్తున్న ఉద్యోగం నుండి తొలగిస్తారు. ఈ మధ్య కాలంలో చాలా సాఫ్ట్ వేర్ కంపెనీలు ఉద్యోగస్తులను తొలగిస్తున్నాయంటే అదే ప్రధాన కారణం అయి ఉంటుందని మీకు తెలుసా? అందుకే ఎప్పటికప్పుడు మీరు చేస్తున్న ఉద్యోగం/ వ్యాపారం/ చదువులలో అప్డేట్ గా లేకపోతే పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతారు. మీ అవకాశాలను ఇతరులు పొందుతారు. ఇందులో తప్పు కూడా లేదు. అక్షరం ముక్క చదవడం రానివాడికి మైక్రో సాఫ్ట్ కంపెనీ C.E.O. ఉద్యోగం ఇస్తుందా చెప్పండి? అలాంటి వారికి ఆ కంపెనీ గేటు ముందు కనీసం "సెక్యూరిటీ గార్డు" ఉద్యోగం కూడా ఇవ్వదు. ఇప్పుడు ఆలోచించండి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీ ప్రతిభకు పదును పెట్టుకోకపోతే మీ సామర్థ్యాలను/నైపుణ్యాలను (Abilities/ Skills) మెరుగుపర్చుకోకపోతే, పిసినారి లాంటి సంకుచితపు భావజాలంతో ఉంటే మీకు జరగకపోయే నష్టం కూడా పెద్ద మొత్తంలోనే ఉంటుందని గుర్తు పెట్టుకోండి.

కాబట్టి మీరు మొదటి పిల్లిలా ఉండాలనుకుంటున్నారా? లేదా రెండవ పిల్లి మాదిరిగా ఉండాలనుకుంటున్నారా? లేదా పిసినారి లాగా అజ్ఞానపు ఆలోచనలు చేస్తారా? మీరే నిర్ణయించుకోండి.

అలాగే కొన్ని సందర్భాల్లో ఈ పద్ధతి మంచి ఫలితాలు కూడా ఇవ్వవచ్చు. ఎలాగంటే రెండవ పిల్లిని యజమాని ఎలుకల్ని పూర్తిగా నిర్మూలించలేదని దానిని గోదాములోనే వదిలేసి దానిపై "నమ్మకం" పెట్టుకున్నాడు. దీనివల్ల పిల్లికి ఆహారం దొరుకుతుంది. కానీ యజమానికి ఎప్పుడు చిరాకు కల్గినా దానిని తొలగించి వేరొక దానిని తెచ్చే "ప్రమాదం" కూడా లేకపోలేదు. మొత్తం పనిని ఈరోజే చేస్తే యజమాని రేపే పనిలో నుండి తొలగించవచ్చు. ఆ ప్రమాదం ఎప్పుడైనా ఉంటుంది. కాబట్టి మీ సామర్థ్యాలు, మీ ఆలోచనలు, మీ సృజనాత్మక వైఖరులు ఎప్పటికప్పుడు "అప్డేట్" అవుతూ ఉండాలి. అలా వుంటే మిమ్మల్ని ఏ యజమాని తొలగించినా వెంటనే మీ సామర్థ్యాల ఆధారంగా వేరే చోట మీకు "ఉద్యోగం" లభిస్తుంది. సత్య నాదెళ్ళ, సుందర్ పిచాయ్ లకు కొట్లలో వేతనాలు ఆయా కంపెనీలు ఇస్తున్నాయంటే ఆయా కంపెనీల యాజమాన్యాల ఆశయాలకు అనుగుణంగానే వారి పనితీరు ఉందని గమనించాలి. అవసరానికి మించిన "శ్రమ" అనేది కొన్ని సందర్భాల్లో నష్టం కూడా చేకూర్చవచ్చు. అందుకే ఎవరికైనా సంపూర్ణంగా ఇవ్వకండి. ఎంత మేరకు కావాలో అంతే ఇవ్వండి. ఇక పిసినారి వాడు ప్రతిభావంతుడా కదా? అన్న ప్రశ్నలకు నేను సమాధానం చెప్పడం కరెక్టు కాదు. అది మీరే నిర్ణయించుకోండి. అతడు (యజమాని) కేవలం పిల్లి యొక్క ప్రతిభను/ నైపుణ్యంపై నమ్మకం ఉంచి మొదటి దానిని వాడుకున్నాడు వదిలేశాడు (Use and Through) రెండో దానిని దాని "ప్రతిభ" వల్ల కొనసాగించాడు. అది ఓ రకంగా యజమానికి నష్టం (ఆర్థిక భారం) పిల్లికి లాభం.

ఇది అన్ని సందర్భాల్లో సానుకూల ఫలితం ఇస్తుందని చెప్పలేము. కాబట్టి మీ లోపాలు ఏమిటో ఇప్పుడైనా తెలుసుకోండి. కొద్దిమంది పుట్టుకతో ప్రతిభావంతులుగా జన్మిస్తారు. మరికొద్ది మంది కష్టపడి "ప్రాక్టీస్" చేసి సంపాదించేది. చాలామందిలో (90% మంది లో) ఈ రకమైన ప్రతిభ ఉంటుంది. మనకు తెలియకుండానే మన లోపల ప్రతిభ ఉంటుంది. సరైన సమయం, సరైన వ్యక్తులు (గురువులు, స్నేహితులు, పేరెంట్స్) ప్రోత్సహిస్తే అది బయటకు వస్తుంది.

ఇప్పుడు మీలో ఉన్న ప్రతిభను చంపే విషయాలు తెలుసుకుందామ్. "భయం" వల్ల ప్రతిభ చనిపోతుంది. నా వల్ల కాదు అనుకోవడం అంటే ఓ రకంగా ముందే ఓటమిని అంగీకరించడం. ఉదా: పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు భయపడటం వారిలో కలిగే భయాలను అధ్యాపకులు తొలగించి తిరిగి వారిని "జ్వలింపజేయటం". వారి శక్తిని వారికి గుర్తు చేయడం. ఇక రెండవది ఇతరులతో "పోల్చుకోవడం" (Comparison) ఇది అత్యంత ప్రమాదకరమైనది. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా ఎవరి "ప్రతిభ" వారిదే, ఇది గ్రహిస్తే మీరు కూడా విజయం సాధించవచ్చు కానీ అలా ఆలోచించకుండా ఇతరులతో పోల్చుకోవడం వల్ల మొదటికే మోసం వస్తుంది. కాకి-కోకిల దేని ప్రతిభ దానిదే, దేని గొంతు దానికే సొంతం. పోల్చుకోవడం వృధా. మూడోవది "రేపు చేద్దాం" అని వాయిదా వేయడం (Postpone) ఇది చాలా ముఖ్యమైనది. పిసినారి ఐన యజమాని తెచ్చిన రెండవ పిల్లి అలాగే చేసింది. వాస్తవానికి మానసిక సూత్రాల ప్రకారం ఇది సరైనది కాదు. మీ ఇంట్లోకి పాము దూరింది. రేపు చూద్దాంలే అని వదిలి వేస్తారా చెప్పండి? లేదు కదా? అందుకే ఎప్పటి పనిని అప్పుడే పూర్తి చెయ్యాలి. రేపటికి వాయిదా వేయడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. గాంధీజీ గారు రేపటిది ఈ రోజే చెయ్యండి అంటారు. ఇందులో వున్న మర్మం మీరే గ్రహించాలి.

వాస్తవం చెప్పాలంటే మీరు ఎందులో ప్రతిభావంతులో మీకు తెలిసిపోతుంది, ఆటలు, పాటలు, చదువు, అన్వేషణలు, ఆవిష్కరణలు, రాజకీయాలు, వ్యాపారాలు, సేవా రంగం ఇలా ఏదైనా కావొచ్చు. ఖచ్చితంగా పై వాటిలో ఎవో మీకు అన్వయం (Apply) అవుతాయి. అది మీరే గ్రహించగలగాలి. ఇతరులు ప్రోత్సహిస్తే అప్పుడైనా "రాణించే" ప్రయత్నం చేయాలి. కాబట్టి మీరు ఎంతటి ప్రతిభావంతులైనా ఎప్పుడూ గెలవాలనే నిబంధన ఏమిలేదు. ప్రపంచాన్ని జయించాలని బయలుదేరిన అలగ్జాండర్ పురుషోత్తముడిపై ఓడిపోయాడు. అందుకే ప్రతిభావంతులు రెండు రకాలు మొదటి వారు

"బంగారం" లాంటివారు. వీరి ప్రతిభ బయటికి కనిపిస్తుంది. వీరు ఏ రంగంలో వున్నా "టాలెంటెడ్" అని పించుకుంటారు. రెండో రకం వారు విత్తనం (Seed) లాంటివారు వీరిలో "ప్రతిభ" దాగి వుంటుంది. పైకి సాధారణంగా కనిపిస్తారు. కాని సరైన నీరు, సరైన నేల దొరికితే పెద్ద చెట్టులాగా విస్తరిస్తారు. మనలో (95%) తొంభై ఐదు శాతం మంది ఈ రకం వారే. సమస్య ఏంటంటే మనం మొదటి రకం వాళ్ళను చూసి మనకి మనం రెండో రకం అని బాధపడతాం. సీడ్ టాలెంట్ ని బాగా పెంచితే అదే "గోల్డెన్ టాలెంట్" అవుతుంది. (Seed + Hard work = Golden Talent).

స్టీవ్ జాబ్స్ చెప్పినట్లు మీ "ప్రతిభను" వెతకండి. మీ "ప్రతిభ" మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది. మీరు ఇష్టపడే పనిని చేస్తూ వుంటే. మీరు ఇప్పుడు చేస్తున్న పని చదువు/ఉద్యోగం/వ్యాపారం/క్రీడలు/సేవలు, మొదలైనవి ఏవైనా కావొచ్చు. అందులో మీ వైఫల్యాలను సరిదిద్దుకొని రాణించండి. ఖచ్చితంగా మీరు ప్రతిభావంతులుగా రాణిస్తారు.

కాబట్టి మీరందరూ "ప్రతిభావంతులే" నని గ్రహించి మీరు వున్న రంగం ఎదో అందులో ఉత్తమ ప్రతిభ కనబరచి అద్భుతాలు సృష్టించండి.

డా.సుధాకర్ చామనూర్
అసిస్టెంట్ ప్రొఫెసర్, కెరీర్ కౌన్సిలర్
సెల్: 9908059234



వేడి వేడి అన్నం తింటున్నారా?

వేడి వేడి అన్నంలో నెయ్యి వేసుకుని తినడం చాలామందికి ఇష్టం. అయితే పాతకాలం ఇళ్లల్లో అన్నం ఉడికిన వెంటనే తినకుండా.. కాసేపు పళ్లెంలో పరిచి చల్లార్చిన తర్వాత వడ్డించే అలవాటు ఉండేది. అది కేవలం సంప్రదాయమేనా? లేక దీని వెనుక ఏదైనా శాస్త్రీయ కారణం ఉందా? అన్నం చల్లారే సమయంలో స్టార్చ్‌లో కొన్ని మార్పులు చోటుచేసుకుని రెసిస్టెంట్ స్టార్చ్ పెరిగే అవకాశం ఉందని పోషకాహార పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే దీనిని బ్లడ్ షుగర్ నియంత్రణకు అద్భుతమైన పరిష్కారంగా భావించడం మాత్రం సరికాదు.

అన్నం చల్లారితే ఏం మారుతుంది?

వండిన అన్నం చల్లబడే సమయంలో స్టార్చ్‌లో రెట్రోగ్రేడేషన్ అనే ప్రక్రియ జరుగుతుంది. ఇందులో స్టార్చ్‌లోని కొన్ని అణువులు తిరిగి అమరిక చెంది రెసిస్టెంట్ స్టార్చ్‌గా మారుతాయి. ఇది చిన్న పేగులో పూర్తిగా జీర్ణం కాకుండా పెద్ద పేగుకు చేరుతుంది. అందుకే రెసిస్టెంట్ స్టార్చ్‌ను సాధారణ స్టార్చ్‌తో పోలిస్తే భిన్నంగా చూస్తారు. ఇది పీచు పదార్థం మాదిరిగా పనిచేస్తూ గట్‌లోని బ్యాక్టీరియాకు ఆహారంగా ఉపయోగపడుతుంది.

బ్లడ్ షుగర్‌పై ప్రభావం ఉంటుందా?

వండిన అన్నాన్ని చల్లార్చడం, ఆ తర్వాత తినడం వల్ల భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ పెరుగుదల కొంత తగ్గే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచించాయి. ముఖ్యంగా అన్నాన్ని చల్లార్చి, మళ్లీ వేడి చేసినప్పుడు కూడా స్టార్చ్ నిర్మాణంలో మార్పులు కొనసాగవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. అయితే ప్రభావం అన్నం రకం, వంట విధానం, చల్లార్చిన సమయం, తినే పరిమాణం, దానితో పాటు తీసుకునే కూరలు, పప్పులు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి వేడి అన్నం కంటే చల్లారిన అన్నం తింటే ప్రతి ఒక్కరిలోనూ బ్లడ్ షుగర్ భారీగా తగ్గుతుందని చెప్పడం శాస్త్రీయంగా సరైంది కాదు.

గట్ హెల్త్‌కు రెసిస్టెంట్ స్టార్చ్

రెసిస్టెంట్ స్టార్చ్ పెద్ద పేగుకు చేరిన తర్వాత అక్కడి కొన్ని ప్రయోజనకరమైన బ్యాక్టీరియా దాన్ని ఫెర్మెంట్ చేస్తాయి. ఈ ప్రక్రియలో బ్యూటిరేట్ వంటి షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి పేగు ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉండొచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి.

బరువు తగ్గడానికి ఉపయోగపడుతుందా?

రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడానికి సాధారణ స్టార్చ్ కంటే భిన్నంగా ఉండటంతో, సంతృప్తి భావనపై కొంత ప్రభావం ఉండొచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే కేవలం చల్లారిన అన్నం తినడం వల్ల బరువు తగ్గుతారని చెప్పలేం. మొత్తం ఆహారం, తీసుకునే కేలరీలు, శారీరక శ్రమ వంటి అంశాలే బరువు నియంత్రణలో కీలకం.

ఎలా తినాలి?

అన్నం ఉడికిన తర్వాత కొద్దిసేపు చల్లార్చి గోరువెచ్చగా ఉన్నప్పుడు తినవచ్చు. అయితే అన్నాన్ని ఎక్కువసేపు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మాత్రం మంచిది కాదు. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఫుడ్ సేఫ్టీ. ఉడికించిన అన్నాన్ని ఎక్కువసేపు బయట ఉంచితే బాసిల్లస్ సెరియస్ (Bacillus cereus) వంటి బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది. భోజనం వెంటనే చేయకపోతే అన్నాన్ని త్వరగా చల్లార్చి, తగిన విధంగా భద్రపరచడం మంచిది.

డయాబెటిస్ ఉన్నవారు ఏం చేయాలి?

డయాబెటిస్ లేదా ప్రీడయాబెటిస్ ఉన్నవారు అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉందని దీని అర్థం కాదు. అన్నం పరిమాణాన్ని నియంత్రించడం, పప్పులు, కూరగాయలు, ప్రోటీన్ వంటి వాటితో సమతుల్యంగా భోజనం చేయడం ముఖ్యం. చల్లార్చిన అన్నం కొందరికి భోజనం తర్వాత గ్లూకోజ్ పెరుగుదలను తగ్గించడంలో సహాయపడవచ్చు కానీ ఇది మందులు లేదా వైద్యుల సూచనలకు ప్రత్యామ్నాయం కాదు.

పాతకాలపు అలవాటుకు కొత్త అర్థం

అన్నం కాస్త చల్లార్చి తినే పద్ధతిలో రెసిస్టెంట్ స్టార్చ్‌కు సంబంధించిన శాస్త్రీయ అంశం ఉండొచ్చని ఆధునిక పరిశోధనలు చెబుతున్నాయి. అయితే "30 నిమిషాలు చల్లార్చితే బ్లడ్ షుగర్ అదుపులోకి వస్తుంది" అనే విధంగా ఖచ్చితమైన హామీ ఇవ్వడం సరికాదు. సంప్రదాయ ఆహార పద్ధతులను శాస్త్రీయ ఆధారాలతో అర్థం చేసుకోవడం, వాటిని ఫుడ్ సేఫ్టీతో పాటించడం మరింత ముఖ్యమైన విషయం.



చలికాలంలో పెరుగు

మంచిదేనా?

దీపావళి అయిపోగానే.. దేశ వ్యాప్తంగా చలికాలం స్టార్ట్ అవుతోంది. ఈ సమయంలో అందరికి కొన్ని ఆహార అలవాట్లపై అనుమానాలు రేకెత్తుతాయి. ఈ సీజన్‌లో మనం రెగ్యులర్‌గా తీసుకునే పదార్థాలు తినొచ్చు. తినకూడదన్న అపోహలు తలెత్తుతాయి. అవి తింటే ఏమవుతోందో.. ఇవి తింటే ఏమవుతుందోనన్న భయంతో కడుపు కట్టేసుకుంటారు. శరీరానికి అందల్సిన పోషకాలు అందక రోగాల భారిన పడతారు. మరి ముఖ్యంగా మన దేశ వంటకాల్లో అంతర్భాగమైన పెరుగు విషయంలో అందరికి చలికాలం వచ్చేసరికి ఎక్కడ లేని అనుమానాలు మెదడుకు తడతాయి. శీతాకాలంలో పెరుగు తినొచ్చా? లేదా అనే ప్రశ్నలు తలెత్తుతాయి. అలాంటి వారి అనుమానాలు పఠాపంచలు చేసేలా సూచనలు చేస్తున్నారు.

వ్యాధులు వస్తాయనేది అపోహ

ప్రతి ఒక్కరి ఇంట్లో కామన్‌గా ఆహారంలో భాగం పెరుగు. అయితే చాలా మంది చలికాలం స్టార్ట్ కాగానే ఇళ్లలో పెరుగు వాడకం తగ్గిస్తారు. అసలే చలికాలం ఇప్పుడు పెరుగు తింటే ఇంకేముంది.. జలుబు, దగ్గు దాని తర్వాత కఫం వంటి సమస్యలు తలెత్తుతాయని వారికి వారే డెసిషన్ తీసుకుంటారు. MBBS లాగా ఫీలైపోయి అది తినకూడదు.. ఇది తినకూడదని కండీషన్ పెట్టుకుంటారు. అంతటితో కామ్‌గా ఉండకుండా పక్కన వాళ్లకు ఉచిత సలహాలు ఇస్తుంటారు. పెరుగు చలికాలం తినొచ్చని డాక్టర్లు కుండ బద్దలు కొట్టి చెప్తున్నారు.



పెరుగు వల్ల ప్రయోజనాలు..

పెరుగు అనేది ప్రోటీన్లు, కాల్షియం, మిటమిన్ బి వంటి కీలక పోషకాల గని. ఇందులో ఉండే లైవ్ కల్చర్స్ అనే బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరుస్తోంది. పేగులను గ్యాస్, ఎసిడిటి నుంచి కాపాడుతోంది. రోగ నిరోధక శక్తిని సాధారణ స్థాయిలో ఉంచడానికి దోహదపడుతోంది. శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తోంది. అంతేకాదు పళ్లు బలంగా ఉండటానికి కూడా పెరుగు మంచి పోషకం పదార్థమని చెప్తున్నారు. పెరుగు తినడం వల్ల నోటి పూత వంటి రోగాలు కూడా ధరిచేరవని నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి సమతుల్య ఆహారంలో భాగంగా చలికాలంలో కూడా పెరుగును తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు చెప్తున్నారు. పెరుగు తీసుకుంటే జలుబు, దగ్గు వస్తుందనేది అపోహమాత్రమేనని కొట్టిపడేస్తున్నారు.

ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే తినొద్దు..

అయితే పెరుగు తీసుకునే విధానంలో మాత్రం మార్పులు చేసుకోవాలని చెప్తున్నారు. ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే చల్లటి పెరుగు ను తింటే ఇబ్బందులు తలెత్తుతాయని.. కొంత అసౌకర్యంగా ఉంటుందని చెప్తున్నారు. అందుకే పెరుగును ఫ్రిజ్ నుంచి తీసిన తర్వాత అది రూమ్ టెంపరేచర్‌కి వచ్చాక తీసుకుంటే మంచిదని చెప్తున్నారు. రాత్రి తినడం కంటే పగటి పూట పెరుగు తీసుకుంటే మంచిదంటున్నారు. అంతేకాదు పెరుగులో కొంత వేయించిన జీలకర్ర, మిరియాల పొడి చేర్చుకుని తింటే జీర్ణక్రియ బాగా పనిచేస్తోందని సూచిస్తున్నారు. పెరుగు తినడం వల్ల జలుబు, దగ్గు రాదని.. కాకపోతే చలికాలంలో తీసుకుంటే అసౌకర్యంగా భావించేవారు తీసుకోకపోవడమే ఉత్తమం అంటున్నారు. మధ్యాహ్నం పూట మాత్రం తీసుకుంటే ఏమి కాదంటున్నారు. అంతే కాని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

డాక్టర్లు సిఫారసు చేస్తున్న విషయాలు

నేటి ఆధునిక సాంకేతిక యుగంలో చిన్న పిల్లలు నలుగురితో కలవకుండా ఇంటిపట్టునే డిజిటల్ స్క్రీన్‌లకు అతుక్కుపోవడం వారి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో చిన్నారుల మానసిక వికాసం మరియు ఉల్లాసం కోసం అద్భుతమైన మార్గాన్ని సైన్స్ నిరూపించింది. ప్రతి వారం క్రమం తప్పకుండా పిల్లలను పార్కులకు లేదా ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లడం వల్ల వారి మానసిక ఆరోగ్యంలో అద్భుతమైన మార్పులు వస్తాయని తాజా పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా చిన్నారుల ఆరోగ్యంపై వస్తున్న నివేదికల ప్రకారం, వారానికి కనీసం ఒక్కసారైనా పార్కుకు వెళ్లే పిల్లలు మానసిక ఆరోగ్య పరీక్షల్లో సుమారు 16.5% మెరుగైన స్కోర్‌లను సాధిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. కుటుంబ నేపథ్యాలు మరియు ఇతర సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, పచ్చని ప్రకృతితో మమేకమయ్యే పిల్లలలో ఈ సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయని నిపుణులు వెల్లడించారు.



నాలుగు నుండి పదకొండేళ్ల వయస్సు గల బాలబాలికలపై జరిపిన ఈ అధ్యయనంలో, పచ్చని చెట్లు, విశాలమైన ఆటస్థలాలు, స్వచ్ఛమైన గాలి పిల్లల భావోద్వేగాలను అద్భుతంగా అదుపులో ఉంచుతాయని తేలింది. ఇళ్ల మధ్య కాంక్రీట్ జంగిల్‌లో పెరిగే పిల్లలతో పోలిస్తే, పార్కుల్లో ఆడుకునే పిల్లలు తమ భావాలను నియంత్రించుకోవడంలోనూ, తోటివారితో సంతోషంగా కలిసిమెలిసి ఉండటంలోనూ ముందున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 15.11.2026
www.mudranews.in | @mudranews

చర్మ సంరక్షణలో ఉల్లిపాయ పాత్ర!



ఉల్లిపాయలో క్వెర్సెటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి పరిశోధనల్లో ఆసక్తిని కలిగిస్తున్నప్పటికీ, ఉల్లిపాయ రసాన్ని నేరుగా ముఖానికి రాసుకోవడం వల్ల చర్మానికి మేలు జరుగుతుందని నిరూపితం కాలేదు. కొందరిలో అలర్జీ, మంట రావచ్చు.

జేఎన్టీయూ వీసీ అవినీతిపై విచారణ జరిపి పదవి నుంచి తొలగించాలి


గవర్నర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన 'స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం'

ముద్ర కూకట్‌పల్లి : జేఎన్టీయూ అభివృద్ధికి విఘాతంగా మారిన వైస్ ఛాన్సలర్ (వీసీ) టీకేకే రెడ్డి అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, అక్రమ సంపాదనను ప్రభుత్వం రికవరీ చేయాలని 'స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం' నాయకులు డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయానికి మంచి రోజులు ఎన్ని నెలల్లో తీసుకొస్తే, అంతమంది కార్యకర్తలం గణేష్ గడ్డ విఘ్నేశ్వర దేవాలయానికి పాదయాత్రగా వెళ్లి అన్ని కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటామని వారు ప్రకటించారు.శనివారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర గవర్నర్, వర్సిటీ కులపతి శ్రీ శివప్రతాప్ శుక్లా చిత్రపటానికి విద్యార్థి నాయకులు సాష్టాంగ నమస్కారం చేసి, పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంకేతికతకు, నూతన ఆవిష్కరణలకు చిరునామాగా ఉండాల్సిన జేఎన్టీయూ, వీసీ టీకేకే రెడ్డి చర్యల వల్ల అవినీతి, అధికార



దుర్వినియోగానికి అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన రూ. 35 వేల ఫీజు రీయింబర్స్‌మెంట్ తిరిగి చెల్లించడానికి 120 రోజుల సమయం తీసుకుంటున్న అధికారులు, వీసీ గోల్ఫ్ క్లబ్ మెంబర్‌షిప్ కోసం నిమిషాల్లో లక్షల రూపాయల అధికారిక చెక్కులు జారీ చేయడం దారుణమని విమర్శించారు. రూ. 6 కోట్ల విలువైన టెండర్లను నామినేషన్ పద్ధతిలో కట్టబెడుతున్న వీసీ, హాస్టళ్లలో తాగునీటి ఫిల్టర్ల మరమ్మతులకు మాత్రం ఆడిట్ అభ్యంతరాల పేరుతో టెండర్లు పిలవాలని చెప్పడం హాస్యాస్పదమన్నారు. వందల సంఖ్యలో ఎంపోయీలు చేసుకుంటున్నట్లు ప్రకటిస్తున్నా, వాటి వల్ల విద్యార్థులకు ఒరిగేదేమీ లేదని ఆరోపించారు.విద్యార్థుల ఆహారంలో బల్లులు, నత్తలు, ఎలుకలు వస్తున్నా వీసీ ఇంతవరకు వసతి గృహాలను సందర్శించలేదని, సమస్యలపై ప్రశ్నించే విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.రిజిస్ట్రార్ జయలక్ష్మి తమకు తల్లి లాంటి వారని, వీసీ మెప్పు కోసం ఆయన చెప్పిన చోటల్లా సంతకాలు చేస్తే విశ్వవిద్యాలయ భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతుందని హితవు పలికారు.తక్షణమే గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీసీ టీకేకే రెడ్డిని పదవి నుండి తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు హేమంత్, సిద్ధార్థ, ధనుంజయ్, గౌతం, అక్షిత్ కుమార్, స్టాలిన్, కార్తికేయ, జ్ఞానేశ్వర్, రామకృష్ణ, రాహుల్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ పనులపై సమీక్ష



ముద్ర, శేరిలింగంపల్లి : జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) విభాగపు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ అన్ని సర్కిళ్ల ఈఈలు డిఈఈలు ఏఈలు మరియు హెచ్.డి తదితర అధికారులు పాల్గొన్నారు. జోన్ పరిధిలో జరుగుతున్న మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, క్రీడా ప్రాంగణాలు 'పర్క్ ఫ్రమ్ పార్క్' మరియు 'వన్ వార్డ్ ఎవ్రీ డే' వంటి వివిధ అభివృద్ధి పనుల పురోగతిని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులకు జోనల్ కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు:పూర్తయిన అన్ని పనులకు సంబంధించిన ఎం.బి. రికార్డులను వెంటనే నమోదు చేయాలి. పనులు పూర్తయిన ప్రతి ప్రాంతంలో తప్పనిసరిగా 'పర్క్ కంప్లీషన్ బోర్డులు' ఏర్పాటు చేయడంతో పాటు, ఆ పనులకు సంబంధించిన వీడియోలను చిత్రీకరించి పీ.ఎం.యూ కు పంపించాలి.'మై క్యూర్' ఫిర్యాదులతో పాటు, ఎక్స్ , పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలు , మరియు ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించాలి.నాణ్యత మరియు ఐకానిక్ ప్రాజెక్టులు: చేపట్టే ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. ఫుట్‌పాత్‌లు, శ్మశాన వాటికలు జంక్షన్లు, ఫ్రీ–లెఫ్ట్‌ల ఏర్పాటు మరియు నీరు నిలిచే ప్రాంతాలపరిష్కారం వంటి ఐకానిక్ ప్రాజెక్టులను మరింత ఎక్కువ సంఖ్యలో చేపట్టాలి.ఇటీవల మంజూరైన ఇంకుడు గుంతల పనులు మరియు విలీన ప్రాంతాల డ్రైనేజీ ప్యాకేజీ పనులను తక్షణమే క్షేత్రస్థాయిలో ప్రారంభించే అంశంపై సమావేశంలో చర్చించి, తగు సూచనలు చేశారు.

పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా వై. నాగిరెడ్డి బాధ్యతల స్వీకరణ

ధాన్యం సేకరణలో అంతరాయం లేకుండా చర్యలు

పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యం

ముద్ర, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా, లీగల్ మెట్రాలజీ కంట్రోలర్‌గా ఐపీఎస్ అధికారి వై. నాగిరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటమే తన తక్షణ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ సేకరించిన ధాన్యం రవాణా, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియలను సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ధాన్యం తూకం, రికార్డుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు.మిల్లర్లపై పర్యవేక్షణ.. అక్రమాలకు చర్యలుకస్టమ్ మిల్లింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నాగిరెడ్డి తెలిపారు. రైస్ మిల్లులకు అప్పగించిన ధాన్యం ప్రజల ఆస్తి అని, అందుకు సంబంధించిన ప్రతి క్వింటాల్‌కు లెక్కలు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. మిల్లుల వారీగా బకాయిలను సమీక్షించి, బియ్యం అప్పగింతలు, నిల్వలు, చట్టబద్ధంగా వసూలు చేయాల్సిన మొత్తాలను పరిశీలిస్తామని చెప్పారు. మిల్లర్లకు ఎదురయ్యే వాస్తవ సమస్యలను పరిశీలించి, ఆధారాలతో కూడిన వివాదాలను పరిష్కరిస్తామని తెలిపారు. ఒప్పందాలను సక్రమంగా అమలు చేసే మిల్లర్లను ప్రోత్సహిస్తామని, ధాన్యం మళ్లింపు, తప్పుడు



ప్రకటనలు, పదేపదే నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై ఒప్పందాలు, చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అర్హులందరికీ రేషన్ అందేలా చర్యలుప్రజాపంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పూర్తి రేషన్ సరుకులు గౌరవప్రదంగా అందేలా చూడాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల్లో తప్పులను సరిదిద్దడం, కొత్త దరఖాస్తులను వేగంగా పరిష్కరించడం, నిత్యావసర సరుకుల అక్రమ మళ్లింపును అరికట్టడం ప్రాధాన్య అంశాలుగా ఉంటాయని వెల్లడించారు. పౌరసరఫరాల సంస్థలో ఆర్థిక క్రమశిక్షణ, నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం సేకరణ, నిల్వ, రవాణా, మిల్లింగ్, పంపిణీ ప్రక్రియల్లో సంబంధిత కాంట్రాక్టర్లు, గోదాముల నిర్వాహకులు, రేషన్ డీలర్లు తమ ఒప్పంద బాధ్యతలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.నిత్యావసర సరుకుల ధరలపై నిఘావినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు నిత్యావసర సరుకుల లభ్యత, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తామని నాగిరెడ్డి తెలిపారు. సరుకుల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అక్రమ మళ్లింపులపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ తదితర పెట్రోలియం ఉత్పత్తుల విక్రయాలపై కూడా నిబంధనల ప్రకారం పారదర్శకంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. లీగల్ మెట్రాలజీ విభాగం ద్వారా పెట్రోల్ బంకులు, ప్యాకేజ్డ్ వస్తువుల విక్రయాల్లో వినియోగదారులు చెల్లించిన ధరకు సరైన పరిమాణం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు పాటించే వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా న్యాయబద్ధంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.నిర్లక్ష్యంపై జవాబుదారీతనంఅధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని నాగిరెడ్డి సూచించారు. వాస్తవ పరిస్థితులను ఉన్నది ఉన్నట్లుగా నివేదించాలని, సమస్యలను దాచిపెట్టడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం సహించబోమని స్పష్టం చేశారు. నిజాయితీగా విధులు నిర్వర్తించే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని, నిర్లక్ష్యం, తప్పుడు నివేదికలు, అనవసర జాప్యాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం సేకరణ నిరంతరాయంగా కొనసాగించడం, ధాన్యం–బియ్యం నిల్వల లెక్కలను సరిపోల్చడం, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించడం, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేయడం, పర్యవేక్షణను మెరుగుపరచడం తక్షణ ప్రాధాన్యాలుగా ఉంటాయని తెలిపారు. రైతులు, రేషన్ లబ్ధిదారులు, వినియోగదారులు, ఇతర భాగస్వాముల సమస్యల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూనే ప్రజాధనాన్ని, ప్రభుత్వ వనరులను కాపాడాలని అధికారులకు సూచించారు. నిజాయితీతో కూడిన లెక్కలు, పారదర్శక వ్యవస్థలు, సకాలంలో చర్యలు, ప్రజల విశ్వాసమే శాఖ పనితీరుకు మార్గదర్శక సూత్రాలని వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు.

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



ముద్ర, కూకట్‌పల్లి: భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక భరత్ నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి (బాలల దినోత్సవం) వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ 'బి' బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేరి సతీష్, బాలాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు సీహెచ్ కొండల్ రెడ్డి, మేకల మైఖేల్, మొయిజ్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కళ్యాణ్ బాబు, యూత్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, శ్రీధర్ చారి తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, కాలనీ మహిళలు, పెద్దలు మరియు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకూడదు



ముద్ర, శేరిలింగంపల్లి :కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో గల సంస్కృతి హై స్కూల్‌లో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య సందడిగా సాగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి హై స్కూల్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్, సంస్కృతి హై స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల కృష్ణ ప్రసాద్, కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ వి. సౌజన్య, యువ నాయకుడు కచ్చావా దీపక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులని, నేటి బాలలే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే పౌరులని అన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ ఒక నిర్దిష్ట సమయాన్ని చదువుకు కేటాయించాలని, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినడంతో పాటు తల్లిదండ్రుల సూచనలు పాటించాలని తెలిపారు.ప్రస్తుత ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై ఎక్కువగా ఉంటోందని, వాటికి బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని హితవు పలికారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే మొబైల్ ఫోన్లను వినియోగించాలని, విలువైన సమయాన్ని వృథా చేయకుండా పుస్తక పఠనం, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, మానవతా విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలి



ముద్ర ప్రతినిధి, ఎల్బీనగర్: శ్రీ త్రినేత్ర హరిహర పుత్ర 1993 గ్రూప్ ఆధ్వర్యంలో చేపట్టిన శబరిమల పాదయాత్ర కార్యక్రమం ఈ రోజు సాహెబ్ నగర్‌లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయం నుండి భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర హనుమాన్ ఆలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర శబరిమల వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఈ సందర్భంగా లచ్చి రెడ్డి గారు యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అయ్యప్ప స్వామి వారి కృపాకటాక్షాలతో ఈ పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా సాగాలని, భక్తులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాత్ర నిర్వాహకులు, గురుస్వాములు పి. కృష్ణ, పి. మణికంఠ, బి. భిక్షపతి స్వామి మరియు భారతీయ జనతా పార్టీ సాహెబ్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గునిగంటి మహేష్ గౌడ్, నాయకులు చంద్రకాంత్ గౌడ్, పారంద స్వామి, మనోజ్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం





125 మందికి ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు

జాతీయ వైద్య కమిషన్ సభ్యుడు డా. గంగాధర్, కార్డియాలజిస్టు డా. డి.ఎన్. కుమార్‌కు సత్కారం

ముద్ర, హైదరాబాద్, నవంబర్ 14: ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్ ప్రాంగణంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సీఆర్ పాలీ క్లినిక్, రోటరీ ప్రొలిఫిక్స్ డయాగ్నస్టిక్ సెంటర్, ఐడిపిడీ తెలంగాణ, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ శిబిరంలో 125 మంది రోగులకు ఉచిత వైద్య సలహాలు, పరీక్షలు, చికిత్సలు అందించారు.కార్డియాలజీ, ఆర్థోపెడిక్, రేడియాలజీ, ఫ్యామిలీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, దంత వైద్యం, ఫిజియోథెరపీ, ఆక్యుపంక్చర్, హోమియోపతి, నేత్ర వైద్య విభాగాలకు చెందిన నిపుణులు సేవలందించారు. ప్రముఖ కార్డియాలజిస్టు పద్మశ్రీ డా. డి. ప్రసాదరావు, డా. డి. రామకిషన్ నేతృత్వంలోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య బృందంతో పాటు పలువురు వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, జేవీపీఎస్ ప్రభుత్వ హోమియోపతి కళాశాల బృందాలు కూడా సేవలు అందించాయి.రోగులకు ఉచితంగా ఈసీజీ పరీక్షలు నిర్వహించగా, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, 2డి ఎకో, పాథాలజీ పరీక్షలను ప్రత్యేక రాయితీలతో అందించారు. ప్రజల నుంచి శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా సీఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డా. కె. రజని, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్షుడు అజయ్ కుమార్ కె., సీఆర్ పాలీ క్లినిక్ సీఈఓ డి. శ్రీనివాసరావు, సీఓఓ కె. విజయలక్ష్మి వైద్యులు, సిబ్బంది, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెల రెండో శనివారం నిర్వహించే ఉచిత ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్య ప్రముఖులకు ఘన సత్కారంవైద్య శిబిరం అనంతరం నిర్వహించిన సీఆర్ పాలీ క్లినిక్ హెల్త్ కమిటీ సమావేశంలో ఇటీవల జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) సభ్యుడిగా నియమితులైన నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. గంగాధర్ టి., ఏఐజీ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డా. డి.ఎన్. కుమార్‌లను సీఆర్ ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందించింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు డా. కె. నారాయణ, కోశాధికారి, హోమ్ ఫర్ ది ఏజ్డ్ డైరెక్టర్ చెన్న కేశవరావు, పద్మశ్రీ డా. డి. ప్రసాదరావు, ఉపాధ్యక్షురాలు, సీఆర్ పాలీ క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ డైరెక్టర్ డా. కె. రజని, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. డి. రామకిషన్, నిమ్స్‌కు చెందిన డా. ప్రభాకర్ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్టు డా. సి. అరుణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కె. నారాయణ మాట్లాడుతూ, నెఫ్రాలజీ రంగంలో డా. గంగాధర్ అందించిన విశేష సేవలకు గుర్తింపుగా జాతీయ వైద్య కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యారని పేర్కొన్నారు. డా. డి.ఎన్. కుమార్ గుండె సంబంధిత వ్యాధుల చికిత్సతో పాటు ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు చేస్తున్న కృషిని కొనియాడారు.చెన్న కేశవరావు మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఈ వైద్య నిపుణుల సేవలు ఆదర్శనీయమని అన్నారు. వైద్య వృత్తిని సేవా ధర్మంగా భావించి పనిచేసే వారిని ప్రోత్సహించడం ఫౌండేషన్ బాధ్యతగా భావిస్తోందని తెలిపారు.పద్మశ్రీ డా. డి. ప్రసాదరావు మాట్లాడుతూ, వైద్య వృత్తిని సేవాభావంతో కొనసాగించే వైద్యులే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. డా. కె. రజని మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో డా. గంగాధర్, డా. డి.ఎన్. కుమార్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమన్నారు. సత్కారానికి స్పందించిన డా. గంగాధర్, డా. డి.ఎన్. కుమార్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్య పరిరక్షణకు తమ వంతు సేవలు కొనసాగిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో హెల్త్ కమిటీ సభ్యులు, వైద్యులు, సామాజిక సేవకులు, రోటరీ సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళల డిజిటల్ సాధికారతకు 'ప్రభాయ' యాప్



ముద్ర, జవహర్ నగర్ : గ్రామీణ మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమాచారాన్ని అందించేందుకు బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ 'ప్రభాయ' పేరుతో ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించింది. ఏఐ ఆధారిత చాట్‌చాట్‌తో రూపొందించిన ఈ యాప్ ద్వారా మహిళలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో వాయిస్, టెక్స్ట్ రూపంలో ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందవచ్చు. ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, డబ్బు నిర్వహణ, రుతుక్రమ ఆరోగ్యం, పిల్లల టీకాలు, ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలకు సంబంధించిన సమాచారం ఇందులో అందుబాటులో ఉండనుంది. ఈ సందర్భంగా మీడియాతో బిట్స్ పిలానీ ప్రొఫెసర్లు మాట్లాడుతూ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణలోని 150 మంది మహిళలపై పరిశోధక బృందం సర్వే నిర్వహించి, వారి డిజిటల్ పరిజ్ఞానం, ఆర్థిక అవగాహన, ఆరోగ్య అవసరాలను అధ్యయనం చేసినట్లు వెల్లడించారు. అనంతరం మహిళలకు డిజిటల్ అక్షరాస్యతపై శిక్షణ ఇచ్చి యాప్ వినియోగంపై అవగాహన కల్పించామన్నారు. వచ్చే డిసెంబర్‌లో ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులోకి తీసుకురానున్నామని. మహిళలు తమ ఆరోగ్యం, ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ అవసరాలపై మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు 'ప్రభాయ' యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రొఫెసర్లు సుదత్తా బెనర్జీ, బర్ధా మిత్ర నాయకత్వంలో పీహెచ్‌డీ పరిశోధకురాలు మోనా మరియం అలెగ్జాండర్, పలువురు విద్యార్థులు ఈ ప్రాజెక్ట్ లో భాగస్వాములయ్యారన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 15.11.2026
www.mudranews.in | @mudranews

ఆహారం తాజాగా ఉండాలంటే ఇలా చేయండి!

కట్ చేసిన ఉల్లిపాయలను గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరచాలి. మిగిలిన ఉల్లిపాయలను గది ఉష్ణోగ్రత వద్ద ఎక్కువసేపు ఉంచకూడదు. ఇలా చేయడం వల్ల ఆహార భద్రతను కాపాడుకోవచ్చు



పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

పెద్దపల్లి నియోజకవర్గానికి 5,124 నూతన పింఛన్లు మంజూరు
19న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ
పేదలు, మహిళలు, వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యం



ముద్ర ప్రతినిధి, కరీంనగర్ : పేదలు, మహిళలు, చేనేత, గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో 768 మంది, పెద్దపల్లి మండలంలో 1,114 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గానికి మొత్తం 5,124 నూతన పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కానుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 11 వేలకుపైగా పింఛన్లు మంజూరు కాగా, అందులో 5,124 పింఛన్లు పెద్దపల్లి నియోజకవర్గానికే రావడం విశేషమన్నారు. అర్హత ఉన్నప్పటికీ చిన్నచిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు పొందలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమస్యలను పరిష్కరించి భవిష్యత్ లో అర్హులైన వారికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు ఏప్రిల్ నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 34 నెలల వ్యవధిలో అర్హులందరికీ పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. నియోజకవర్గానికి మొదటి విడతలో మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇళ్లలో సుమారు 2,700 మంది ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని విజయరమణ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఏపీకి తుపాన్ ముప్పు..
ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు

బుధవారానికి తీవ్ర తుపాన్‌గా మారే అవకాశం..
ఉత్తర కోస్తాంధ్ర వద్ద తీరం దాటే సూచనలు

ముద్ర ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు తుపాన్ ముప్పు పొంచి ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న సుస్పష్టమైన అల్పపీడనం క్రమంగా బలపడుతూ తుపాన్‌గా మారే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్పపీడనం వాయవ్య దిశగా పయనిస్తూ ఆదివారం అదే ప్రాంతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. అనంతరం ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ సోమవారం ఉదయానికి తీవ్ర వాయుగుండంగా, అదే రోజు సాయంత్రానికి దక్షిణ మధ్య, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుపాన్‌గా మారే సూచనలు ఉన్నాయి. బుధవారం నాటికి తీవ్ర తుపాన్‌గా బలపడే అవకాశం ఉందని, ఆ తర్వాత ఉత్తర కోస్తాంధ్ర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశముందని ప్రఖర్ జైన్ తెలిపారు.

మత్స్యకారులకు హెచ్చరిక..

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. తుపాన్ ప్రభావంతో గురు, శుక్రవారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బలమైన ఈదురుగాలులు వీచే సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుపాన్ కదలికలు, తీవ్రత, దిశలో వచ్చే మార్పులను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ నిశితంగా పర్యవేక్షిస్తోందని అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని ప్రజలకు అందిస్తామని వెల్లడించారు

మల్లన్నకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలి

ప్రాణహాని కుట్రలను సహించేది లేదు
ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి



ముద్ర ప్రతినిధి, చిగురుమామిడి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపడుతున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూసి కొందరు రాజకీయ శక్తులు ఆయనపై దాడులకు కుట్ర చేస్తున్నాయని చిగురుమామిడి మండల టీఆర్‌పీ అధ్యక్షుడు బుర్ర అశోక్ గౌడ్ ఆరోపించారు. పాదయాత్ర సందర్భంగా మల్లన్న ప్రయాణిస్తున్న వాహనాన్ని లారీతో ఢీకొట్టే ప్రయత్నం జరిగిందన్న వార్త ఆందోళన కలిగిస్తోందన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల విద్య, వైద్యం, ఉద్యోగాలు, రాజకీయ వాటా కోసం మల్లన్న 51 రోజులుగా పాదయాత్ర చేస్తున్నారని, బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. గతంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన పలువురు ఉద్యమకారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తుచేశారు. మల్లన్నకు ఎలాంటి హాని జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పించాలని, జెడ్ కేటగిరీ భద్రత ఇవ్వాలని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర డీజీపీ వెంటనే స్పందించి ప్రమాద ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. బీసీ రాజ్యాధికార ఉద్యమానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు..

తెలంగాణలో పాలసీ పెరాలసిస్ లేదు

పెట్టుబడులకు సంపూర్ణ భద్రత..
ప్రభుత్వం పూర్తి సహకారం
2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరాలన్న సంకల్పం
దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచుతాం
విద్య, వైద్యం, పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత



ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణలో పెట్టుబడులకు ఎలాంటి విధాన పరమైన గందరగోళం లేదని, పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భూములు, నీళ్లు, అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక విధానాలు రూపొందించామని తెలిపారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, సేవా రంగాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడంలో ఐఎస్‌బీ, నల్సార్ వంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం చెప్పారు. వైద్య రంగంలోనూ హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఫీహెచ్ఎఫ్ఐ వంటి సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు. టీమ్స్ ఆస్పత్రుల అభివృద్ధితో పాటు గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామని, ఆస్పత్రుల అభివృద్ధికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలి..

మారుమూల గ్రామాల్లోని తెలంగాణ విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన అభివృద్ధి, పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. రాజకీయ, వ్యక్తిగత విభేదాలు ఉన్నా ప్రజలకు ఉపయోగపడే విధానాలను కొనసాగించడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణను 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ రూపొందించామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల సేవారంగాన్ని, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ తయారీ రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచస్థాయి కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామని, డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ ఫార్మా రంగానికి ప్రపంచ గుర్తింపు..

ఫార్మా రంగంలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందని సీఎం అన్నారు. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం హైదరాబాద్‌లోనే జరుగుతోందని తెలిపారు. ఎలీ లిల్లీ వంటి అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులకు ముందుకొస్తున్నాయని, అనేక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్నాయని చెప్పారు. వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఏటా సుమారు రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య డేటాను విశ్లేషించి ప్రాంతాల వారీగా వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవచ్చన్నారు. మూసీ కాలుష్యం, నల్గొండలో ఫ్లోరైడ్ సమస్య ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నం దున మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఫీహెచ్ఎఫ్ఐ ప్రాజెక్టును 2028 జూన్ 2 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం తెలిపారు. సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో ఫీహెచ్ఎఫ్ఐ కీలకంగా మారుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో లాభాలు

వ్యవసాయ పద్ధతులు మార్చుకోవాలి
అగ్రిషో ప్రారంభోత్సవంలో కలెక్టర్ బి. చంద్రశేఖర్
125 స్టాళ్ల ఏర్పాటు



ముద్ర, నల్లగొండ ప్రతినిధి : మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పంటలను ఎంపిక చేసుకోవాలని, భూసార పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. నల్లగొండలో 36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న వ్యవసాయ ప్రదర్శన (అగ్రిషో)ను కలెక్టర్, మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, ఏఐకేఎస్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

వ్యవసాయమే జిల్లాకు జీవనాధారం

నల్లగొండ జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 15.50 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా, 66 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగంతో నేల సారం తగ్గుతోందని, ఆధునిక సాంకేతికతతోపాటు భూసార పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. రైతు భరోసా, సూక్ష్మ సేద్యం, డ్రిప్, స్ప్రింక్లర్, నూనెగింజలు, పప్పుధాన్యాల సాగుకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 14 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని తెలిపారు.

సమష్టి సాగుతో అధిక లాభాలు

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ), పీఏసీఎస్‌ల ద్వారా సమష్టిగా సాగు చేపడితే ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని కలెక్టర్ అన్నారు. పంటల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి సారిస్తే అధిక ఆదాయం పొందవచ్చన్నారు. గోదాములు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

మేయర్ బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు. రైతులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, బిందు, తుంపర సేద్యం వంటి ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. అగ్రిషోలో నూతన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్లు, స్ప్రింక్లర్లు తదితర సాంకేతికతలను ప్రదర్శిస్తున్నారని తెలిపారు.


వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

ఏఐకేఎస్ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని వదిలి పట్టణాలకు వలస వెళ్లకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు ఏ భూమిలో ఏ పంట వేయాలి, ఎంత నీరు, ఎరువులు వినియోగించాలనే అంశాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

125 స్టాళ్లతో అగ్రిషో

అగ్రిషోలో సుమారు 125 వ్యవసాయ సంబంధిత స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఆధునిక యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డ్రోన్లు, ఆధునిక ట్రాక్టర్లు, సేంద్రియ ఉత్పత్తులు, నూతన సాగు పద్ధతులను ప్రదర్శిస్తున్నారు. వ్యవసాయ శాఖల పథకాలు, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేలా ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు అగ్రిషో కన్వీనర్ నంద్యాల నరసింహారెడ్డి తెలిపారు.

పంటల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతోపాటు పండించిన పంటలకు విలువ జోడించి అధిక ధర పొందేలా రైతులు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన సూచించారు. అగ్రిషోలోని అంశాలను పరిశీలించి వాటిని వ్యవసాయంలో ఆచరణలో పెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.



సమ్మతి అనేది నిరంతర ప్రక్రియ..

ప్రతి దశలోనూ గౌరవించాలి

ఒక విషయానికి అంగీకరిస్తే అన్నింటికీ అంగీకరించినట్లు కాదు
ఐపీఎస్ అధికారి చారు సిన్హా

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : ఒక విషయానికి అంగీకారం తెలిపినంత మాత్రాన ఇతర విషయాలకూ అంగీకరించినట్లు కాదని ఏసీబీ, సీఐడీ, మహిళా భద్రతా విభాగాల డీజీ చారు సిన్హా స్పష్టం చేశారు. సమ్మతి అనేది నిర్దిష్టమైనదని, ప్రతి సందర్భంలోనూ వ్యక్తిగత ఇష్టాఇష్టాలను గౌరవించాలని పేర్కొన్నారు. 'స్టాండ్ విత్ హర్' ప్రచారంలో భాగంగా తొమ్మిదో విడత ప్యానెల్ చర్చను శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించారు. వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులు, పరస్పర గౌరవం, నిర్ణయాధికారంపై వివిధ రంగాల ప్రముఖులు చర్చించారు. సిన్హా మాట్లాడుతూ.. ఎదుటివారి ఇష్టాన్ని అడిగి తెలుసుకోవాలే తప్ప, మనకు నచ్చినట్లు ఊహించుకోకూడదన్నారు. మౌనాన్ని అంగీకారంగా భావించడం సరికాదని, గతంలో అంగీకరించినంత మాత్రాన మరోసారి అంగీకరించినట్లు కాదని స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా అభిప్రాయాలు వెల్లడించే వాతావరణం కల్పించాలని సూచించారు. రచయిత, దర్శకుడు హసిత్ గోలి మాట్లాడుతూ.. సమ్మతిపై అవగాహన పెరగాలని, మౌనాన్ని అంగీకారంగా భావించే ధోరణి మారాలని అన్నారు. సామాజిక ఒత్తిళ్ల కారణంగా మహిళలు తమకు ఇష్టం లేని విషయాలకు 'నో' చెప్పలేకపోతున్నారని హైదరాబాద్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థిని గాధ పేర్కొన్నారు. రచయిత, దర్శకుడు రామ్ జగదీశ్ మాట్లాడుతూ.. సమ్మతికి సంబంధించిన చట్టాలపై అవగాహన అవసరమని, బాలల రక్షణకు పోక్సో చట్టం కీలకమని వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ ఉమా సుధీర్ మాట్లాడుతూ.. ఏ దశలోనైనా వ్యక్తులు తమ నిర్ణయాన్ని మార్చుకునే హక్కు ఉంటుందని తెలిపారు. 'ది హిందూ' జర్నలిస్ట్ అభినయ్ దేశ్‌పాండే మాట్లాడుతూ.. ఎదుటివారి ఇష్టాన్ని, నిర్ణయాన్ని గౌరవించడమే నిజమైన బలమని పేర్కొన్నారు. మరో పరిశోధక విద్యార్థిని డెబోమిత మాట్లాడుతూ.. మహిళల 'నో'ను 'యెస్'గా భావించే ధోరణి మారాలని సూచించారు.

నెహ్రూ ఆశయాలే నవభారత నిర్మాణానికి పునాదులు

యువతను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
సౌత్ ఇండియా నెహ్రూ సెంటర్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ముద్ర ప్రతినిధి, హైదరాబాద్ : భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలు, దార్శనికత, శాస్త్రీయ దృక్పథమే నవభారత నిర్మాణానికి పునాదుల ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, శాస్త్రీయ ఆలోచనా విధానం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా నెహ్రూ సెంటర్ ద్వారా తెలంగాణతో పాటు దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నెహ్రూవియన్ భావజాలాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన సౌత్ ఇండియా నెహ్రూ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన మాజీ ఎంపీ, సెంటర్ ఇన్‌చార్జి సందీప్ దీక్షిత్‌ను అభినందించారు.

ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర సంపన్న కుటుంబంలో జన్మించిన నెహ్రూ విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని స్వాతంత్ర్య పోరాటానికి అంకితమయ్యారని భట్టి గుర్తుచేశారు. భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలతో పాటు బీహెచ్ఈఎల్, హెచ్ఎంటీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు పారిశ్రామికాభివృద్ధికి పునాదులుగా నిలిచాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్, భాక్రా నంగల్, హీరాకుడ్ వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా సాగునీరు, విద్యుదుత్పత్తి, వ్యవసాయాభివృద్ధికి నెహ్రూ ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 15.11.2026
www.mudranews.in | @mudranews

జలుబు సమయంలో ఉల్లిపాయతో ఉపశమనం

ఉల్లిపాయను ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిదే. ఇందులో యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఉంటాయి. అయితే ఉల్లిపాయను పక్కన పెట్టడం లేదా దాని వాసన పీల్చడం వల్ల జలుబు నయమవుతుందని శాస్త్రీయ ఆధారాలు లేవు.



శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం





స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించి అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఆలయంలోని అష్టలక్ష్మి మంటపంలో కార్తీక దామోదర హవనము నిర్వహించి వైభవ మంటపంలో సత్య నారాయణ వ్రతం నిర్వహించారు. సంధ్య వేళ ఆలయ ధ్వజస్తంభమునకు మోక్ష నారాయణ దీపాన్ని వెలిగించారు. జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.

- ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి

ఘనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా భువనగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఓవైస్ ఉర్ రెహమాన్ చిష్టి, పీసీసీ కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ పాల్గొని నెహ్రూ సేవలను స్మరించు కున్నారు.ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్, పదిగల ప్రదీప్, భట్టు రామచంద్రయ్య, బానోత్ జ్యోతి, బాలేశ్వర్, శివ పాల్గొన్నారు.

శ్రీ సంతోష్ విద్యానికేతన్‌లో సైన్స్ ఫెయిర్



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో గల శ్రీ సంతోష్ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో శనివారం బాలల దినోత్సవం (చిల్డ్రన్స్ డే), సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కౌన్సిలర్ నజియా జాంగిర్, కో-ఆప్షన్ మెంబర్ బడుగు విజయ శంకర్, ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ హమీద్ పాషా విచ్చేశారు.ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలను (సైన్స్ ప్రాజెక్టులను) అతిథులు ఆసక్తిగా తిలకించి, విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నతనం నుండే విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, డైరెక్టర్ వెంకు బాబు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి , శ్రీశైలం, సునంద, గీత, తులసి, ఫర్జానా, ఆయేషా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల జీవితంలో గెలుపు ఓటములు సమానంగా తీసుకుని తత్వం ఏర్పడుతుందని జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. 14 నవంబర్ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారికి బంగారు వెండి, పత కాలు ట్రోఫీలు అందజేసి మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు వ్యాయామం యోగ లాంటి వాటిని నిత్య సాధన చేయడం వల్ల వారి మేధస్సు పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి సుచరిత, ఏవో జి రవి, కోఆర్డినేటర్స్ విజయ, పద్మావతి, ఫాతిమా, జయ రాణి, సునీత రాణి, జయచిత్ర, ప్రసాద్, పీఈటీలు కే శ్రీకాంత్, కే కృష్ణ, జి వనజ, కే మౌనిష పాల్గొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్, పిట్టల బాలరాజు, ఎండి మజర్, షరీఫ్ బాయ్, పడిగల ప్రదీప్, కరిపి నరసింహారావు, కొలుపుల అమరేందర్ కౌన్సిలర్లు బెండేలాల్ రాజ్ స్వరూప, పోలిశెట్టి అనిల్ కుమార్, చల్ల గురుగుల రఘు బాబు, నాజియా జాంగిర్, గుర్రాల సంతోష శ్రీనివాస్, ఎండి సుమయ్య షఫీక్ అహ్మద్, తయార బబ్లు, బొంతల నరసింహా, లైక్ అహ్మద్, కో ఆప్షన్ మెంబర్లు బడుగు శంకర్, కౌసర్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

బాల సదనం, శిశు గృహాలు ప్రారంభం


పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అర్హులైన 760 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



ముద్ర, సూర్యాపేట: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల సదనం, శిశు గృహాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 9 జిల్లాల్లో ఏర్పాటు చేసిన శిశు గృహాలు, రెండు బాల సదనాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా సూర్యా పేటలోని కేంద్రాలను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. అనాథ, నిరాశ్రయ పిల్లలకు మెరుగైన వసతి, విద్య, వైద్యం, సంరక్షణ అందించడంలో బాల సదనాలు, శిశు గృహాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చిన్నారుల్లోని సృజనాత్మకత, నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ నరసింహ, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రమణారావు, సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్, బాల సదనం సూపరింటెండెంట్ అక్షిత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, సఖీ సెంటర్, మిషన్ శక్తి ప్రతినిధులు, చిన్నారులు పాల్గొన్నారు.

ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : పథకాల అర్హుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన అర్హులైన సుమారు 760 మంది లబ్ధిదా రులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మార్చురీ అపరిశుభ్రతపై ప్రభుత్వ విప్ ఆగ్రహం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నిర్వహణలో నిర్లక్ష్యంపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం అనంతరం స్ట్రెచర్లపై రక్తపు మరకలు శుభ్రం చేయకపోవడం, పరిసరాల్లో అపరిశుభ్రతపై వైద్యులను నిలదీశారు. నిర్లక్ష్యం పునరావృతమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫకీరుగూడెం గ్రామానికి చెందిన నాగయ్య మృతదేహాన్ని పరిశీలిం చేందుకు వచ్చిన సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది.

ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంపుకు కాంటిజెంట్ లీడర్ గా బాలరాజు

ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : ఈనెల 18 నుండి 27 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జరిగే అడ్వెంచర్ క్యాంపు స్టూడెంట్స్ బృందానికి శ్రీ లక్ష్మీనర సింహస్వామి డిగ్రీ కళాశాల లెక్చరర్ కనక బాలరాజును కాంటిజెంట్ లీడర్ గా నియ మించినట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాహత్మగాంధీ యూనివర్సి టీ వైస్ ఛాన్స్లర్ అల్తాఫ్ హుస్సేన్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఇటువంటి సాహస కృత్యాలను నేర్చుకోవడం ద్వారా



సమాజంలో అవసరం వచ్చినప్పుడు సేవ చేయడానికి ముందు ఉండాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాకోటి శ్రీనివాస్ కాంటిజెంట్ లీడర్ బాలరాజును, అడ్వెంచర్ క్యాంపు స్టూడెంట్ అజయ్ ను అభినందించారు.

ఘనంగా బాలల దినోత్సవం



ముద్ర, దేవరకొండ: కొండమల్లేపల్లి పట్టణంలోని సంస్కృతి పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదభరితమైన ఆటలు, పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సృజ నాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొం దించేందుకు తమ పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆనందం లో ఉపాధ్యాయులు కూడా భాగస్వాము లయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష రెడ్డి, డైరెక్టర్ కట్టా వెంకట్ రెడ్డి, తల్లిదండ్రులు, బోధనా సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

హాస్పిటల్ కార్మికుల ధర్నా



ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి : పెరుగుతున్న నిత్యావసర ధరలకనుగుణంగా భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హాస్పిటల్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా ఆసుపత్రి ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పారిశుధ్య నిర్వహణ, రోగుల సంరక్షణ, భద్రత వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయమైన వేతనాలు అందడం లేదని అన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులు లక్ష్మమ్మ, పుష్ప, కృష్ణ, నరసింహ, వాణి, ఇస్తారమ్మ, లావణ్య, సోమ నరసయ్య, సులోచన, సుగుణ, కృష్ణవేణి, భారతమ్మ, విజయలక్ష్మి , లలిత, ఉమారాణి, మహేందర్, హేమలత, నాగరాణి, పద్మ, సురేఖ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ.. రూ.40 వేలు మాయం

ముద్ర, దేవరకొండ: కొండమల్లేపల్లి మండలం లోని వెంకటేశ్వర కాలనీ కి చెందిన నేనావత్ కవిత, భర్త బబ్లు, ఎస్టీ – లంబాడా శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు తన ఇంటికి తాళం వేసి, ముష్టిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో నిద్రించ డానికి వెళ్ళింది. తిరిగి శనివారం అనగా ఉదయం 11:00 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపు, తాళం పగలగొట్టి ఉంది. లోపలికి వెళ్ళి చూడగా ఇంట్లో ఉన్న రెండు గళ్ళ గురిగిలను పగలగొట్టి, అందులో దాచుకున్న సుమారు రూ.40 వేల నగదు మాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ పరిశీలించి, త్వరలోనే నిందితులను పట్టుకుం టామని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
ఆదివారం 15.11.2026
www.mudranews.in | @mudranews


జుట్టు పెరుగుదలకు ఉ ల్లిపాయ రసం!



ఉల్లిపాయ రసాన్ని తలకు అప్లై చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు కలగవచ్చని కొన్ని చిన్న అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే జుట్టు పెరుగుదలకు ఇది పూర్తిగా నిరూపితమైన చికిత్స కాదు. వాడే ముందు చర్మంపై పరీక్షించుకోవాలి.

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

సైక్లింగ్‌తో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించండి
బండారు దత్తాత్రేయ
కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 3,700 కి.మీ. సైక్లింగ్ యాత్రకు శ్రీకారం



ముద్ర, హైదరాబాద్, నవంబర్ 14:మాదకద్రవ్యాల నిర్మూలనపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు చేపడుతున్న సైక్లింగ్ యాత్ర అభినందనీయమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ సైక్లింగ్‌ను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 'సే నో టు డ్రగ్స్' నినాదంతో 3,700 కిలోమీటర్ల సైక్లింగ్ యాత్ర చేపడుతున్న హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ (హెచ్‌సీజీ) సభ్యులను శనివారం హైదరాబాద్‌లోని రాంనగర్‌లో అలై బలై ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. ఫౌండేషన్ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని సైక్లిస్టులను సన్మానించారు. అనంతరం యాత్రకు జెండా ఊపి శుభారంభం చేశారు. ఈ బృందంలో ఒక మహిళా సైక్లిస్ట్ ఉండటం విశేషం.ఈ నెల 19న శ్రీనగర్‌లో ప్రారంభమయ్యే యాత్ర రాంబన్, పఠాన్‌కోట్, జలంధర్, అంబాలా, ఢిల్లీ, మథుర, గ్వాలియర్, ఝాన్సీ, నాగ్‌పూర్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు, మదురై తదితర ప్రాంతాల మీదుగా కన్యాకుమారికి చేరుకోనుంది. మొత్తం 3,700 కిలోమీటర్ల దూరాన్ని 21 రోజుల్లో పూర్తి చేయాలని సైక్లిస్టులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ యాత్రలో పాల్గొంటున్న గడ్డం మల్లేష్ (ఈగిల్ ఫోర్స్ పోలీస్ ఇన్‌స్పెక్టర్), సెల్వి (ఆర్మీ పాఠశాల ఉపాధ్యాయురాలు), ఉమా మహేశ్వర్ రావు, శ్రీధర్ జిన్నా, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శ్రీకాంత్, రఘురామ్ సూరి (తెలంగాణ హైకోర్టు న్యాయవాది)లను దత్తాత్రేయ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైక్లింగ్ వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించేందుకు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్, నషా ముక్త్ తెలంగాణ స్ఫూర్తితో డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోండి అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న సైక్లిస్టులకు అభినందనలు తెలిపారు. వారి యాత్ర విజయవంతంగా, సురక్షితంగా సాగాలని ఆకాంక్షించారు.

రేపు మెదక్ కలెక్టరేట్ లో పిల్లల ప్రజావాణి

అదనపు కలెక్టర్ నగేష్



ముద్ర ప్రతినిధి, మెదక్: బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఈనెల 16న మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నిరుపేద, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు తమ సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులు, అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి డెస్క్ ఏర్పాటు చేసి, పిల్లల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను విని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకొనున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ, విద్యా, వైద్య ఆరోగ్య, పోలీస్, కార్మిక, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ తదితర శాఖల అధికారులు పాల్గొని పిల్లలకు సంబంధించిన సమస్యలపై తక్షణ స్పందన తెలియజేయనున్నామన్నారు.పిల్లల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, తీసుకున్న చర్యలు, పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఫిర్యాదులు స్వీకరించే సమయంలో పిల్లల గోప్యత, భద్రత, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం



ముద్ర ప్రతినిధి, మెదక్: నర్సాపూర్ పట్టణం సంగారెడ్డి రోడ్డులో గార్డెన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ టౌన్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ఎండీ.తహేర్ (హెచ్ సి -1363) మృతి చెందారు. కుమారుడు ఎండీ. ఖాజాతో కలిసి బైక్ పై క్లాసిక్ గార్డెన్ లో ఓ ఫంక్షన్ లో పాల్గొని వస్తుండగా వాహనం ఢీ కొట్టింది. ఎండీ.తాహేర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడి ఎడమ కాలు ఫ్యాక్చర్ అయింది. సంగారెడ్డిలోని ఓ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించారు. మృతదేహం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టం అనంతరం స్వస్థలం సంగారెడ్డికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. అదే రూట్ లో బైక్ పై వెళ్తున్న రాంచంద్రాపూర్ కు చెందిన చిగురు ప్రతాప్,తలారి నవీన్ లను ఢీ కొట్టగా తీవ్ర రక్త గాయాలయ్యాయి. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. నర్సాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అశ్రునయనాలతో అంత్యక్రియలు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ తాహేర్ అంత్యక్రియలు స్వస్థలం జిల్లా కేంద్రం సంగారెడ్డిలో అశ్రునయనాల మధ్య జరిగాయి. నర్సాపూర్ మార్చురీ వద్ద మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సీఐ రంగా కృష్ణ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఉన్నారు. సంగారెడ్డిలో జరిగిన అంత్యక్రియలలో మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అభిలాష్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు గౌరవాలను అనంతరం తాహేర్ అంత్యక్రియలు నిర్వహించారు.

భారత సైనికుల త్యాగాలను కించపరిచేలా రాహుల్ వ్యాఖ్యలు

రాహుల్‌పై ఈటల మండిపాటు
రేవంత్ సర్కారుపైనా ధ్వజం



ముద్ర, హైదరాబాద్, నవంబర్ 14 :
భారత సైనికుల త్యాగాలను కించపరిచే విధంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేస్తున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. విదేశీ గడ్డపై భారత ఎన్నికల వ్యవస్థను, సుప్రీంకోర్టును అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. త్యాగాల పునాదుల మీద భారతదేశం నిర్మితమైందని, దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం తగదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అవినీతి, బాంబు పేలుళ్లు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చిన చరిత్ర కాంగ్రెస్‌దేనని అన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అంతర్జాతీయంగా అగ్రరాజ్యాల సరసన ఎదుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి?తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఈటల రాజేందర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కళ్లలో మట్టికొట్టారని విమర్శించారు. రైతులకు రైతు భరోసా, కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందడం లేదని అన్నారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించేందుకు కూడా 15 శాతం కమిషన్ అడుగుతున్నారంటూ ఆరోపణలు చేశారు.రాష్ట్రం కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో సమ్మిట్‌ల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ తెలంగాణలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ ఎంతమందితో కలిసి వచ్చినా ప్రధాని కాలేరని వ్యాఖ్యానించారు.హైడ్రాపై తీవ్ర ఆరోపణలుహైడ్రా వ్యవహారంపై స్పందిస్తూ.. అది ప్రజల ఆస్తులను కూల్చివేసేందుకు, పేదలను భయపెట్టేందుకు, బ్లాక్‌మెయిల్‌కు ఉపయోగపడుతోందని ఈటల ఆరోపించారు. ఫాక్స్ సాగర్ పరిధిలో మునిగిపోయే పరిస్థితి లేని భూముల్లోనూ కూల్చివేతలు చేపట్టారని అన్నారు.ఎల్ఆర్ఎస్ ఉన్నప్పటికీ, నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. కోర్టులు స్టేలు ఇచ్చినా పట్టించుకోకుండా హైడ్రా వ్యవహరిస్తోందని విమర్శించారు. నాగార్జునకు సంబంధించిన కూల్చివేత వ్యవహారంలో జరిగిన పరిణామాలు, ఆ తర్వాత ఆయనకు కలిగిన ప్రయోజనాల వివరాలను త్వరలో బయటపెడతామని చెప్పారు. ప్రజల ఆస్తులను కూల్చివేసిన వ్యవహారాలపై హైకోర్టు న్యాయమూర్తులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రా తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్యకర్తలు కూడా ఆలోచించాలని సూచించారు.పరిహారం ఇచ్చాకే మూసీ అభివృద్ధి చేపట్టాలిమూసీ అభివృద్ధిపై మాట్లాడుతూ.. ప్రజలకు సరైన పరిహారం చెల్లించిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని ఈటల సూచించారు. ప్రజల ఆస్తులను నియంతృత్వ ధోరణిలో లాక్కోవడం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరమని విమర్శించారు.రేవంత్ రెడ్డి పాలనతో మరో 20 ఏళ్లు పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా పరిస్థితి తయారవుతోందని వ్యాఖ్యానించారు. ఏం చేసినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదని అన్నారు.

మెదక్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్



ముద్ర ప్రతినిధి, మెదక్:ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మెదక్ జిల్లాను వెంటనే కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోని మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించి మిగతా మండలాలను విస్మరించడం సరికాదన్నారు. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా కరువు ప్రాంతాలను గుర్తించకుండా క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మంజీరా పరివాహక ప్రాంతంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని, చివరి దశలో ఉన్న పంటలు సైతం నీరులేక నాశనమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులు పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులకు పరిహారం అందించాలని కోరారు. కౌలు రైతులను కూడా పరిహారం పరిధిలోకి తీసుకురావాలని, పూర్తిగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొక్కజొన్న, జొన్న విత్తనాలను సబ్సిడీపై అందించాలని, కోతులు, అడవి పందుల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని తిరుపతిరెడ్డి కోరారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, లారీల కొరత లేకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర కల్పించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో జిల్లాలోని రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హెచ్చరించారు.

వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో..

వైద్య సేవలపై రోగుల ఆందోళన

ప్రసూతి విభాగంలో నిరంతర వైద్య సేవలు కల్పించాలి
రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి
ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి
ప్రజలకు వైద్యము ఒక హక్కు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం వహించకూడదు
ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలి బీసీ పీపుల్స్ ఫెడరేషన్ సభ్యులు డిమాండ్



ముద్ర ప్రతినిధి, ఎల్బీనగర్: వనస్థలిపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్న రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వైద్యులు అందుబాటులో లేకపోవడం, మందుల కొరత, సిబ్బంది నిర్లక్ష్యం వంటి ఆరోపణలు బీసీ పీపుల్స్ ఫెడరేషన్ దృష్టికి రావడం మూలంగా ఈరోజు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ సందర్శించి వైద్య సేవలు దగ్గు, దమ్ము, మలేరియా, జ్వరాలు వంటి సమస్యలతో వచ్చే రోగులకు పరీక్షలు, చికిత్స, అవసరమైన మందులు అందిచడం లేదని ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వసతులు లేవని టెస్టులకు మందులకు డబ్బులు అడుగుతున్నారని ఎక్కరేలు తీయమంటే డబ్బులు ఇవ్వాలని గర్భిణీ స్త్రీలు డెలివరీకోసం వచ్చిన వారిని నర్సులు నానా ఇబ్బంది పెడుతున్నారని తెలుసుకోవడం జరిగింది బర్త్ డెత్ సర్టిఫికెట్లకు డబ్బులు గుంజుతున్నారు,డెలివరీ కోసం వచ్చే గర్భిణులకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది,మందుల సరఫరా సరిగా లేక రోగులు ఇబ్బందులు . సూపర్డెంట్ నాగేందర్ గారు మాట్లాడుతూ టీఎస్ఎంఐడీసీ నుంచి మందుల సరఫరా, స్థానిక కొనుగోళ్లకు నిధుల సమస్యలు ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలో ప్రసవ వేదనతో వచ్చిన మహిళను చేర్చుకోలేదని, మరో ఆసుపత్రికి తరలించే సమయంలో అంబులెన్స్‌లోనే ప్రసవం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు,డోలో 650 స్టాక్ లేదని, వైద్యులు విధులకు రావడం లేదని అక్కడికి వచ్చే రోగులు అంటున్నారు. రోగులను బయట మెడికల్ షాపుల్లో కొనుక్కోమంటున్నారని వైద్య సిబ్బంది విధులకు హాజరుకాకపోవడం బాధాకరం అని అన్నారు...ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.ప్రభుత్వ ఆసుపత్రికి పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం వస్తుంటే వారికి సరైన వైద్య సేవలు అందడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, విధుల్లో ఉన్న సిబ్బంది కూడా రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా ప్రసవం కోసం వచ్చే గర్భిణీ మహిళలకు తగిన వైద్య సేవలు, అత్యవసర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ కార్యక్రమంలో బీసీఫ్ మహిళా అధ్యక్షులు సీత మహాలక్ష్మి,మద్దిమడుగు రాజశేఖర్

జనసేన తెలంగాణ వీర మహిళల ఆత్మీయ సమావేశం ప్రారంభం

పార్టీ సంస్థాగత విస్తరణలో మహిళల భాగస్వామ్యంపై ముఖాముఖి చర్చ

ముద్ర, హైదరాబాద్: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర వీరమహిళల ఆత్మీయ సమావేశం మాదాపూర్‌లోని జూబ్లీ రిడ్జ్ వేదికగా ప్రారంభమైంది. జనసేన పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. గడల శ్రీనివాసరావు అధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్.కె. సాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు వీరమహిళలు సమావేశానికి తరలివచ్చారు.పార్టీ సంస్థాగత విస్తరణలో వీరమహిళల పాత్ర, నాయకత్వ బాధ్యతల్లో మహిళలకు ప్రాధాన్యం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమావేశంలో ముఖాముఖి చర్చిస్తున్నారు. వీరమహిళల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని పార్టీ రాష్ట్ర నాయకత్వం భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకోనుంది. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేలా దిశానిర్దేశం చేయనున్నారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No.TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555